18 పేజీలు సంపుటి 5 సంచిక 13 అనన్య ప్రచారంగల సినీ పక్షపత్రిక 15-12-76 1 రూపాయి

కాగడా

★ఎన్.టి.ఆర్.తో పరకాయప్రవేశం
★ఆచూకీ తెలియని విలేఖరి వార్తలు
★భరాటాలు : నిప్పురవ్వలు : సమీక్షలు
★వార్తలమీద వ్యాఖ్యలు : 6 పేజీల జవాబులు



రామారావు కర్ణ : కృష్ణ కురుక్షేత్రం : బలాబలాలు

కొత్త సంగతులు

ఎన్. టి. ఆర్. కర్ణ: కృష్ణ కురుక్షేత్రం
బలాబలాలు: రిలీజ్ సీ కెట్సు

శ్రీ ఎన్. టి. రామారావు దాన వీర శూర కర్ణ సంక్రాంతికి విడుదలౌతోంది. సంక్రాంతికి కృష్ణ కురుక్షేత్రం కూడా వస్తుందని యిప్పటిదాకా అందరూ అనుకుంటున్నదే. అయితే కురుక్షేత్రంమీద రామారావు కర్ణను పోటీగా వేస్తారా లేక చాణుక్య చంద్రగుప్తను పోటీగా వేస్తారా అన్న చర్చలకు సమాధానం యింతవరకూ లభించలేదు అభిజ్ఞులకు. సంక్రాంతికి కర్ణ రిలీజ్ వుండదనీ చాణుక్యచంద్రగుప్త కూడా వెయ్యకపోవచ్చనీ కురుక్షేత్రంకూడా పోస్టుపోన్ కావచ్చుననీ కొందరి అంచనాలు. శ్రీ రామారావు కర్ణగాని చాణుక్యచంద్రగుప్తగాని తప్పకుండా సంక్రాంతికి రిలీజ్ చెయ్యడం ఖాయం అని వ్యాఖ్యానిస్తున్నారు పరిశీలకులు. ఆయన నుంచి యిదమిద్ధమైన నిర్ణయం యీ వాక్యాలు రాసేవరకూకూడా ఏమీ వెలువడలేదు. ఇటీవల రామారావు నటించిన 'మంచికిమరోపేరు' విడుదలైంది. సాధారణంగా రామారావుగారి చిత్రాలన్నీ విజయవాడలో దుర్గా కళామందిరంలోనే విడుదలవుతాయి. రామారావుగారి కర్ణగాని, చాణుక్యచంద్రగుప్తగాని సంక్రాంతికి విడుదల లేకపోతే 'మంచికి మరోపేరు' డెఫినెట్‌గా దుర్గా కళామందిరంలోనే విడుదలయేది. కాని ఆ చిత్రానికి ఆ థియేటరు యోగ్యత లభించలేదు. దేనికోసం ఆథియేటరును అలా బ్లాక్‌చేసినట్టు? కాగా తన విడుదల కాబోయే చిత్రంకోసం రామారావుగారు 'మంచికి మరోపేరు' చిత్రానికి ఆధియేటర్ను యివ్వనివ్వలేదు. యిలాంటి అంచనాలు కొన్నిటినిబట్టి పరిశీలకులు కర్ణగాని చాణుక్యచంద్రగుప్తగాని సంక్రాంతికి విధిగా విడుదల అవుతుందనిభావిస్తున్నారు కురుక్షేత్రం సంక్రాంతికి విడుదలైతే రామారావుగారు చాణుక్యచంద్రగుప్తను పోటీగా ఎందుకు వెయ్యాలి? ఇంత అట్టహాసంగా తీసిన 'కర్ణ' నే వెయ్యవచ్చుగా? పామును చూసి మనిషికీ మనిషినిచూసి పాముకీ కలిగే భయంలాటి భయమాయిది! అన్న ప్రశ్నలు కూడా సర్వత్రావినబడుతున్నాయి. తన కర్ణమీద రామారావుకు ఎంత భరోసావున్నా కురుక్షేత్రాన్ని తక్కువగా భావించలేక పోతున్నారా? ఆయనలో పరిపూర్ణమైన భరోసావుంటే కురుక్షేత్రాన్ని 'కర్ణ' తో తలబడతాడేగాని మరో చిత్రంతో తలబడ నవసరంలేదు గదా! చాణుక్య చంద్రగుప్త యిద్దరు హీరోల చిత్రం. కాగా కురుక్షేత్రాన్ని అది కొట్టగలదనుకుంటే కురుక్షేత్రంలోకూడా యిద్దరు హీరోలు వున్నారు. యీ యిద్దరు హీరోలచిత్రమూ ఆయిద్దరి హీరోల చిత్రమూ సమరానికి తలబడితే ఏది గెలుస్తుందన్నది ముందుగా చెప్పగలిగిన విషయం కాదుగా! కాగా రామారావు రెండింటిలో దేన్ని విడుదల చెయ్యరా? లేక రెండింటినీ విడుదలచేసి రెంటిమధ్యా కురుక్షేత్రాన్ని నొక్కే ఆలోచన వున్నదా? అన్న మరింత అనుమానం కూడా లేకపోలేదు పరిశీలకులకు. ఏది ఏమైనా యీ వాక్యాలు వ్రాసే సమయానికి అన్నీ ప్రశ్నలుగానే మిగిలిపోయాయి తప్పితే అటునుంచిగాని యిటునుంచిగాని ఏవిడుదల ప్రకటనా వినిపించడంలేదు. బజార్లలో హోటళ్ళల్లో స్టూడియోల్లో సర్వత్రాయిదే ప్రసక్తి! ప్రతిఒక్కరూ తమకేదో తెలిసినట్టుగా చెప్పుకుంటున్నారు!

ఇకపోతే కురుక్షేత్రం విషయం—యీ వాక్యాలు రాస్తున్న సమయానికి యింకా పదిరోజుల షూటింగ్ బేలన్స్ వుంది. ఓ వైపున ఎడిటింగు సాగిపోతోంది. మరో వైపున బ్రహ్మాండమైన స్థాయిలో ట్రిక్స్ వర్కు సాగుతోంది. డిశంబరు పదమూడు నుంచి అయినంతవరకూ రీరికార్డింగ్ కూడా సాగించబోతున్నారు. "ఎట్టి పరిస్థితుల్లోనూ కురుక్షేత్రం జనవరి 14 న విడుదలౌతుంది" అంటున్నాడు కృష్ణ. కృష్ణ సవ్యసాచిగా కాదు వెయ్యి చేతులతో చేస్తున్నాడు పని. ఒకవైపు ఎడిటింగ్, ఒక వైపు షూటింగు, మరోవైపున రీరికార్డింగ్ యింకోవైపున డైరెక్షన్స్ మరోవైపున నెక్స్టు చిత్రానికి పెద్దపెద్ద ప్రయత్నాలు ఎన్నో చేసేస్తున్నాడు!

కృష్ణది దాపరికం లేని మనస్సు. తన మీద తనకోభరోసా ఏదియేమైనప్పటికి బాధలేదన్న ఆత్మవిశ్వాసం అతనికి ఆభరణాలు. అందుకే అనగలిగాడు "కురుక్షేత్రం విడుదల జనవరి 14న" అని. ఆ మాట యింతవరకూ రామారావు అన్నట్టుగా వార్తలేదు. కృష్ణ జనవరి 14 కు చెయ్యలేకపోవచ్చు—కాని చేసితీరతాను అన్నంత కృషిలో పడ్డాడు!

శ్రీ రామారావు కర్ణలో మూడు పాత్రల్ని ధరిస్తూ మంచి "డ్రామా" బిల్డప్ చేసుకుని మహత్తరంగా తీశాడట చిత్రాన్ని. కృష్ణపాండవీయంలో ఒకసారి గొప్పగా తీసేసిన—చేసేసిన మయసభను మళ్ళీ ఎందుకు తీశారన్నది పెద్దప్రశ్న పరిశీలకులకు. కర్ణలో కర్ణుడు ముఖ్యపాత్ర అయినా దుర్యోధనుడు కూడా ముఖ్యుడే అన్నట్టుగా చూపించాలనీ—తద్వారా తన ప్రతిభా ప్రాభవాల్ని మరోసారి ప్రదర్శించాలనీ అనుకుంటున్నారా? అనుకున్నప్పటికీ అది చర్వితచర్వణమే అవుతుంది గదా ప్రేక్షకులకు?

రాయబారం సన్ని వేశాలుకూడా యింతకుముందు ఆయన కృష్ణుడుగా కొన్ని సినిమాల్లో వచ్చేశాయి. మళ్ళీ ఎందుకు అవే రాయబారాలు? అన్న ప్రశ్నకూడాలేకపోలేదు. విన్నపద్యాలూ విన్నసన్నివేశాలూ మళ్ళీమళ్ళీ అదే ఆర్టిస్టుమీద ఎన్నిసార్లు చూడగలరు జనంఅన్నదో పెద్దసందేహం. మరో విమర్శకూడా ఎక్కువగా వినిపిస్తోంది రామారావుగారిమీద, తను మూడు పాత్రలు ధరించి, తన కుమారుడిచేత మరో ముఖ్యపాత్ర ధరింపజేసి, తన కుమార్తెల్ని కూడా తెరకెక్కించి చిట్టచివరికి ఆయన 'సొంతకుటుంబచిత్రం'గా తీసుకున్నారా యీ సినిమా అన్నది సర్వత్రా వినిపిస్తున్న పెద్ద వ్యాఖ్య. ప్రజల్లో కూడా యీ అభిప్రాయం బాగానే రగిలింది. ఏది ఏమైనా శ్రీ రామారావు పురాణ పాత్రలకు ప్రశిద్ధి. వాచకంలోనూ ఆ పాత్రలకు చెందిన అభినయంలోనూ ఆరితేరినదిట్ట. కర్ణుడికి చెందినంత వరకూ దుర్యోధనుడికిచెందినంతవరకూ కృష్ణుడికి చెందినంతవరకూ ఆపాత్రల్లో ఆయన నిలబడితే కొట్టేవాడులేడు. యుద్ధ ఘట్టాల్ని కె. వి. రెడ్డిగారి పద్ధతిలో రథానికి రథం ఎదురుగా పెట్టేసిడైలాగులతో మూడురోజుల్లో తీసేశారట!

యుద్ధఘట్టాల్ని కురుక్షేత్రం వాళ్ళు ఇరవై రోజులు షూట్‌చేసి 27వేల రష్ పట్టుకొచ్చారు. వాటిని ట్రిమ్‌చేసి ఆరు రీళ్ళకు తయారుచేస్తున్నారు, కాగడాశర్మ యుద్ధఘట్టాల్ని చూశాడు. సీతారామరాజుకు వెయ్యిరెట్లు వూహించుకోవచ్చు ప్రేక్షకులు. కురుక్షేత్రంలోని మహావీరుల్నీ అతిరథ మహారథుల్నీ యుద్ధరంగపు వీర విహారంలో పరిచయం చేస్తూ వినిపించిన పాట 'ధర్మక్షేత్రే కురుక్షేత్రే' సీతారామ రాజులోని 'వందేమాతరం' అన్నపాటను శతథామరిపిస్తుంది ప్రేక్షకుల్ని. ఎమోషన్‌లోకి తీసుకుపోతుంది. మహావీరుల యుద్ధాలూ శస్త్రాస్త్ర ప్రయోగాలూ అనూహ్యంగా చిత్రించ బడ్డాయి. ఇలాంటి దృశ్యాలూ ఘట్టాలూ సృష్టించ గలశక్తి కృష్ణ కొక్కడికే వుందన్నది తప్పక తేలుతుంది యీ చిత్రంతో. రామారావుగారు పాత్రలమీదా వాటి సంభాషణలమీదా అందులోంచి వచ్చే "డ్రామా" మీదా విజయాన్ని సాధించగలిగితే, కృష్ణ అనన్యమైన తన 'టెక్నికల్ వేల్యూస్'తోనూ ధైర్యసాహసాలతో కూడిన పాత్రల సృష్టితోనూ అఖండ విజయాన్ని సాధించబోతున్నాడు. రామారావు చిత్రంలోని 'హైలైట్స్' కృష్ణ చిత్రంలో లోపాలుకావు.

(తరువాయి 15 వ పేజీలో)



రసికత తెరిగిన ఆడది కాస్తంత కాలువంచితే ఎలకల బోనులా ఎట్రాక్టు చేస్తుంది. ఆ కాలూ హొయలూ కాస్త బలమైనవైతే ఆబోనులో ఎలకలే కాదు ఏనుగులుకూడా గిజగిజలాడక తప్పదు.కుమారి కళ్యాణి కూచిపూడి నాట్యంలో నిధి.ఎక్కడఏదిఎంతెంత వుండాలో అక్కడ అది అంతంతగానూ ఒళ్ళున్న ఆడది నృత్యం చేస్తుంటే అక్కడ కదిలే ప్రతి కదలికకూ ఎక్కడో కదిలిపోతాయి నరాలు మగాడికి! కళ్యాణి ప్రత్యేకత తను సాధించుకున్న 'శ్రీకృష్ణ సత్య'లో సత్యభామ పోజిది!

ముఖచిత్రాలు :- సురేష్ రామానాయుడు నిర్మిస్తున్న 'సావాసగాళ్ళు' చిత్రంలో జయచిత్ర : బాలయ్య సమర్పించనున్న ఈ నాటి యీ బంధమేనాటిదో చిత్రంలో జయప్రద

మంత్రిగారి మెచ్చుకోలు

లాభనష్టాలతో నిమిత్తంలేకుండా తమ ఆదర్శాలమేరకు చిత్రాలు నిర్మించేసంస్థల్లో రామవిజేతాకు ఒక ప్రత్యేకతవుంది. తులసి ఒక్కటే పెద్దదెబ్బ కొట్టింది. ఇప్పుడు పూర్తికావస్తున్న "లంబాడోళ్ళ రాందాసు" గురించి ఆ సోదరుల శ్రేయోభిలాషులందరూ సంతోషించేవార్తలు వినిపిస్తున్నాయి. "నేను మద్రాసులో నాలుగు సినిమాలు చూశాను. నాలుగింటిలోనూ యిది ఎంతో నచ్చింది నాకు" అన్నారు మొన్ననే చిత్రాన్ని చూసిన ఒక ఆంధ్రమంత్రి. "చాలా బాగా వుందిసార్ లంబాడోళ్ళ రాందాసు. ఈసారి ఆ అన్నదమ్ములు ఛాలంజీగా నిలబడిపోతారు సార్" అన్నాడు మరో సంస్థలో పనిచేస్తున్న ఒక ప్రొడక్షన్ యిన్‌ఛార్జ్. నటీనటులందరూ ప్రత్యేకమైన ఉత్సాహంతో నటించారు. కొర్రపాటి రచనకు పినిశెట్టి మాటలు రాశారు.


శ్రీ రామానాయుడి స్టార్

శ్రీ రామానాయుడు నిర్మిస్తున్న సావాసగాళ్ళు పన్నెండు పదమూడురీళ్ళు పూర్తయిపోయింది. కారంచేడుచెరువుదగ్గరా ఆ చుట్టుపట్ల పచ్చపచ్చని వరిచేలలోనూ మంగళగిరి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి గుడి దగ్గరా మరోచోటా మరోచోటా రసవత్తరమైన ఔట్‌డోర్ దృశ్యాలు పూర్తి చేసుకుని వచ్చారు యీ మధ్యనే. పలు సాంకేతిక శాఖలలో విశేషానుభవం గడించిన బోయిన సుబ్బారావు. దర్శకత్వం వహించిన యీ చిత్రంలో కృష్ణ, జయచిత్ర గిరిబాబు ప్రభ గుమ్మడి సత్యనారాయణ నాగేష్ రమాప్రభ వగైరా నటించారు. శ్రీ రామానాయుడు ఔట్‌డోర్స్‌కి వెడితే వర్షాలు తప్పవు. ప్రస్తుతం ఏర్కాడు షూటింగుకి వెళ్ళారు హీరో హీరోయిన్లతో. శ్రీ రామానాయుడి 'స్టార్' ఆకాశోన్నతం గనుక యీ చిత్రంకూడా ఆ స్థాయిలోనే తయారౌతోంది.

మరో చక్కని చిత్రం

కళావాచస్పతి జగ్గయ్య షావుకారు జానకి పోటీపడి నటించిన "మనస్సాక్షి" విడుదలకు సిద్ధంగా వుంది. కధానాయకి భారతి. మనిషి ఎండిపోయి బక్కచిక్కలా తయారైనా పాత్రలోఒకప్రత్యేకతా విశిష్టతా వున్నవిగనుక భారతిని మరచిపోలేం. అంత బాగా చేసింది. ఈమధ్య ప్రేక్షకులు చూసిన ఒకటి రెండు మంచి చిత్రాలకంటె మంచి చిత్రం "మ న స్సా క్షి" అన్నది గుండెలమీద చెయ్యేసి చెప్పవచ్చు. దర్శకులుగా సాంబశివరావు అసాధారణమైన ప్రజ్ఞను నిరూపించుకున్నారు. కధానాయకుడు కృష్ణ చాలా బాగున్నాడు. తయారై ఆర్నెల్లు దాటినా విడుదలకు కొన్ని ఆటంకాలు ఏర్పడ్డా, యీ చిత్రం అపరా రామ సుబ్బారావును(నిర్మాత)వినువీధుల్లో నిలుపుతుందన్నది ఖాయం!

వార్తలు వ్యాఖ్యలు



ఒక దీపం వెలిగింది అమెరికా అమ్మాయి చిత్రాలు నటుడిగా పైపైన నిలబెట్టాయి రంగనాథ్‌ను. తడిసిన సొగసులు లోలోపల మరింతగా తడిసిపోవాలనుకుంటున్నాయి అనిపిస్తోంది జయసుధ తీరుచూస్తే. శృంగారమన్నది చెరువుల్లో ప్రారంభించడమే పరమ శ్రేష్టం నిజానికి— బాత్‌రూములూ బకెట్లూ వగైరా గొడవ వుండదు! శ్రీ దేవీ ఆర్ట్సు ప్రొడక్షన్స్ వారి "పల్లెసీమ"లో చెబుతాడు రంగనాథ్ మనకు జయసుధ బరువెంత అన్నది!!

శ్రీ బాలయ్య సమర్పణ

"ఈనాటిబంధం ఏనాటిదో" బాలయ్య సమర్పించనున్న చిత్రం. ఉత్తమ చిత్రాల కర్తగా బాలయ్య యిప్పటికే చక్కనిపేరు సాధించుకున్నారు. ఈచిత్రం ఆయన ఆంతస్తును మరింత పెంచుతుంది. "మనుషులు ఎన్ని జన్మలెత్తినా మమతానుబంధాలు మాసిపోవు" అన్న లక్ష్యంగల గాధయిది. అలవర్తి సూర్యనారాయణ, మన్నవ వెంకట్రావులు నిర్మిస్తున్న యీ చిత్రంలోని ప్రధాన తారాగణం కృష్ణ. బాలయ్య, నాగభూషణం, రామలింగయ్య, రావికొండలరావు, సత్యేంద్రకుమార్, జయప్రద, జయలక్ష్మి, పండరీబాయి. రాధాకుమారి వగైరా. సంగీతం రాజేశ్వరరావు. దర్శకత్వం దాసు.

రానున్న మహోజ్వల చిత్రం

శ్రీ పింజల సుబ్బారావు నిర్మిస్తున్న సముజ్వల పురాణగాధ "సీతారామ వనవాసం" పూర్తికావచ్చింది, ఉత్తమోత్తమ చిత్రం సీతా కల్యాణం కొంత దెబ్బతీసినా ఈ చిత్రాన్నికూడా ఎక్కడా 'రాజీ' అన్నది లేకుండా విపరీతమైన వ్యయప్రయాసలతో నిర్మిస్తున్నారాయన. సీతా కళ్యాణం చూసిన రసహృదయులు గుండెలమీద చెయ్యేసి 'ఔరా! ఎంత గొప్ప చిత్రీకరణ' అనుకున్నారు, ముఖ్యంగా గంగావతరణ దృశ్యాలు ప్రపంచ ప్రముఖులైన బడాబడా నిర్మాతలకే ఛా లం జీ గా నిలబడ్డాయి. మన్మధలీలలు ముమ్మరంగా చూడగలిగిన ఆంధ్రప్రేక్షకులు సీతా కళ్యాణాన్ని లిప్పికొట్టారు. తెలుగువాడుగర్వించదగ్గ చిత్రాన్ని తెలుగువాడే 'చూడను పొమ్మ'న్నాడు! శ్రీ పింజల సుబ్బారావు కృంగిపోలేదు. "సీతారామ వనవాసం" మొదలుపెట్టారు గనుక పూర్తిచెయ్యడంమానలేదు. మనస్సాక్షిగా తాననుకున్న తానాసించిన పంథాలో మరింత మహోజ్వలంగా పూర్తిచేస్తున్నాడు. కమలాకర కామేశ్వరరావు యింతవరకూ పురాణచిత్రాల్లో సాధించుకున్న ప్రశస్తి ఒక ఎత్తు - యీచిత్రంతోసాధించుకోగల ప్రశస్తి ఒక ఎత్తుకాక తప్పదు.

దేవుడైన రాముడు వనవాసం ఎందుకు చెయ్యాలి? సకలవిద్యాపారంగతుడూ సకల కళాకుశలుడూ మిక్కిలి మహేశ్వర భక్తుడూ, విధాతకే మనుమడూ అపరంజి బొమ్మవంటి మండోదరికి భర్తా అయిన రావణుడు ఆదిలక్ష్మినే ఆశించడమా? ఏమిటీ వైపరీత్యాలు? వీటివెనుక దాగినకధఏమిటి? అన్నది యీచిత్ర కధాకధన సారాంశం. త్వరలోనే చూస్తారు యీ అత్యుత్తమ చిత్రాన్ని ప్రేక్షకులు.

తుఫాన్‌లూ - షూటింగులూ!

తుఫాన్‌లూ భారీవర్షాలూ చాలా దెబ్బతీశాయి ఔట్‌డోర్స్‌కు వెళ్ళిన నిర్మాతల్ని. శ్రీ డి. వి. యస్. రాజు పదిహేనురోజులు షెడ్యూలు వేసుకుని తారలతోనూ టెక్నీషియన్స్‌తోనూ రాజమండ్రి వెళ్ళారు షూటింగ్ జరుపుకుందుకు. పదిహేను రోజులు సాగవలసిన పనిలో అయిదు రోజులు మాత్రమే సాగనిచ్చింది తుఫాన్. తిరిగి మరోసారి వెళ్ళాలంటే ఆర్టిస్టులూ-కాల్‌షీట్లూ- ఎన్ని గొడవలు? ఎంతఖర్చు?? ఎంత శ్రమ? చాలా చిత్రాలనడక యిలాగే కుంటుబడిందిమధ్య. శ్రీ డి. వి. యస్. రాజుగారు శ్రీ విశ్వనాథ్ దర్శకత్వంలో నిర్మిస్తున్న తాజా చిత్రంలో నాయకుడు శ్రీ శోభన్‌బాబు. జయసుధ జయప్రద యిద్దరూ వున్నారు చూడబోయే ప్రేక్షకుల కళ్ళకు నిండుగా.

ముళ్ళపూడి బాపుల చిత్రం

ముళ్ళపూడి బాపుల చేతుల్లో తయారౌతున్న తెలుగుచిత్రం (దోస్తీ ఆధారంగా) కూడా రాజమండ్రిలోనే తయారౌతోంది. నెలరోజుల్లో పూర్తవుతుంది యీ చిత్రం అన్నారు శ్రీ ముళ్ళపూడి. ఈ షూటింగులకుకూడా తుఫాన్ అడ్డంగానే నిలబడింది. అయితే మొత్తం పూర్తిచేసుకుని రావడానికి వెళ్ళిందిగనుక యీ బృందం మరో పది రోజులు లేటైనా మరో 'ముత్యాలముగ్గు' పట్టుకువస్తుందనే భావిద్దాం.

(తరువాయి 4 వ పేజీలో)



ఒళ్ళంతా విప్పి చూపిస్తూనే బట్టకట్టుకున్నట్టు ఒప్పించగలరు కొందరాడపిల్లలు. చెప్పుల జోడు వేసుకుంది గనుక కావలసిందేదో అయిపోయాక వెళ్ళిపోబోయే సీనుకావచ్చు యిది. అయినా శివకుమార్ తీరుచూస్తే సెకండ్ టేక్‌కు రెడీ అవుతున్నట్టు కనిపిస్తోంది గనుక అంతతొందరగా యీసీను ముగుస్తుందనిపించడంలేదు. చిత్రకళా వారి 'యౌవనం మురిపించింది" చిత్రంలో అందాల సుందరి సుందరి!

భరాటాలు

సాధారణంగా ఓఅమ్మాయీ ఓఅబ్బాయీ కలిసితిరుగుతుంటేనే రకరకాల వ్యాఖ్యలు చేస్తుందీలోకం. అందులోనూ సినిమా వాళ్ళంటే గ్లామర్ ఉన్నవాళ్ళు కనుక రెండు కళ్ళుకాదు—వెయ్యికళ్ళుపెట్టి చూస్తుందీ లోకం. ఆమధ్య తరచుగా శోభన్‌బాబూ జయసుధ కలసి సినిమాలకు వెళ్తున్నారు అన్న వ్యాఖ్యానాలు ఎక్కువైపోయాయి పాండీబజార్లో! ఆవిషయాన్ని నేను ఓ పత్రికలో వ్రాశాను. అంతే! శోభన్‌బాబు ఏమనుకున్నాడో జయసుధ ఏమనుకుందో నాకు తెలియదు గాని జయసుధకీ శోభన్ బాబుకీ ప్రచారోద్యోగులుగా బ్రతుకుతున్న ఒకరిద్దరు జర్నలిస్టులు (సాటిజర్నలిస్టులు) "ఇలా నువ్వు వ్రాయడం బావుండలేదు జయసుధా శోభన్‌బాబూ నీసంగతి తేల్చుకుందా"మనుకుంటున్నారు అనిబెదిరించారు. వాళ్ళు నాగురించి తేల్చుకుంటే అదివేరు సంగతి. మధ్యలో వీళ్ళకెందుకొచ్చిందీబాధ? వాళ్ళిద్దరూ కలిసి తిరిగారో లేదో అదివేరు సంగతి. వాళ్ళిద్దర్నీ వీళ్ళు మధ్యలో ఉండి తిప్పారని వ్రాయలేదుకదానేను! పొజిషన్‌లో ఉన్న ఆర్టిస్టుల మీద రకరకాల నిజాలూ ప్రచారమవుతాయి, రకరకాల అబద్ధాలూ సృష్టించబడవచ్చు.మధ్యలో సాటి జర్నలిస్టులకు ఎందుకు పొడుచుకొస్తున్నదీ అర్థం కాని విషయం!

*   *   *

సింగీతం శ్రీనివాసరావు దర్శకుడిగా మంచి సమర్థుడు. ఆయన దర్శకత్వం వహించిన "ఒక దీపంవెలిగింది" చాలా బాగుంది. కాని, విడుదల రోజున తుఫాను బీభత్సం! "అమెరికా అమ్మాయి" అంతకంటే గొప్పగాతీసాడు. కాని మళ్ళీ పెద్దతుఫాన్! మంచి చిత్రాలు తీశాడు. మంచిదర్శకుడు అనిపించుకున్నాడు, రాగా పోగా ఇంటిపేరుమార్చేసి పరిశ్రమలోని వాళ్ళందరూ "తుఫాన్ శ్రీనివాసరావ్" అంటున్నారు!! కాని పాపం తుఫాన్ శ్రీనివాసరావు చిత్రాలకేరాలేదు. ఆవెనక వెళ్ళిన "విజయనిర్మల" కు అంతకంటె ఎక్కువగానే పట్టింది. పంటలు పాడై రైతులు ఏడుస్తుంటే, కొంపలు కూలి గృహస్థు లేడుస్తుంటే, కలక్షన్స్‌రాక ఎగ్జిబిటర్స్‌బాధ పడుతుంటే నిర్మాతలిచ్చినపబ్లిసిటీడబ్బులు రాకపత్రికల వాళ్ళు ఏడుస్తున్నారు! పంటలూ పోయి, సినిమాలూపోయి, ఏంచెయ్యాలి ఎవరు మాత్రం రేపు?

*   *   *

హీరోయిన్ జయప్రద పెద్దఅందగత్తె కాదు. కాని తండ్రి శ్రీరాములుగారు పెద్ద ఫైనాన్షియర్.కాగాహీరోయిన్ కాకతప్పదు. చంద్రకళతండ్రి శ్రీనాయక్ ఫైనాన్షియరూ డిస్ట్రిబ్యూటరూకాకపోతేఆమెకీనాటి వెలుగు అసాధ్యం, ఇది నిజం. కొంతమంది అందంతోనూ ఆకర్షణతోనూ టేలెంట్‌తోనూ పైకొస్తారు. కొంతమంది వెనకదన్నుతో ముందుకొస్తారు. మద్రాసులో ఆలనాపాలనాలేకయెక్కేగడపాదిగేగడపగా తిరుగుతున్న అందగత్తెలు ఎంతోమంది ఉన్నారు. కానీ వేషాలు దొరకడం దుర్లభం!! మోసాలు సర్వసహజం!!

*   *   *

ఈమధ్య క్రొత్తనటి మమత కళ్ళనీరు పెట్టుకుంది ఒక సెట్లో పరిచయస్థుల మధ్య.పి.సి.రెడ్డి తీస్తున్న "పల్లెసీమ"లో ఆమెను ఒకపాత్రకు బుక్‌చేసాడట. కానీ ఔట్‌డోర్ షూటింగ్‌కు యీమెకు బదులు మరొకామెనుఎన్నుకొనితీసుకుపోయారట. మమత గోలపెడితే "నీకుగ్లామర్‌లేదు. ఆమెకుంది" అన్నాడటపి.సి.రెడ్డి. ఇంతకీ వేషంపోతే ఆర్టిస్టు బాధపడటం సహజమే గాని బాధకు పదిరెట్లుబాధపడి నన్ను యింత అన్యాయం చేసినవాడు బాగుంటాడా అని ఆమె అంతగా కళ్ళనీళ్ళు పెట్టుకుందంటే ఏమిటిదానికర్థం? మమతలో గ్లామర్ లేకపోతే ఎందుకు మొదట బుక్ చేసినట్టు పి.సి రెడ్డి? అంతకంటె గ్లామరున్నది దొరికిందా ఆ తర్వాత?అసలు ఈ గ్లామరన్నది ప్రేక్షకులకు సంబంధించిందేనా? తర్వాత ఆర్టిస్టుల సంఘానికిచెందిన ఒక ప్రముఖ కార్యకర్త "పి.సి.రెడ్డి నీకు అడ్వాన్స్ ఇచ్చాడా?" అని అడిగాడు మమతను. ఆమె మరోసారి గొల్లుమంది యివ్వలేదంటూ. ఎడ్వాన్సూ లేదూ,వేషమూ లేదు పైగాబుక్‌చేసి తీసేసారన్నబేడ్‌నేమ్!!

— జగన్

వార్తలు వ్యాఖ్యలు

ఓ మనిషీ తిరిగిచూడు

కథాకథనంలోనేకాదు చిత్రీకరణ దృక్పథంలోనే కాదు చిత్రాలకు టైటిల్స్ పెట్టడంలో కూడా ఒక ఒరవడి యిచ్చిన దాసరి నారాయణరావు సృష్టించిన మరో ఉత్తమ చిత్రం "ఓమనిషీ తిరిగిచూడు". ప్రేక్షకులు ఏచిత్రాన్ని ఎందుకు తిప్పికొడతారో దేన్నిఎందుకు అందలం ఎక్కిస్తారో తెలియని యీ రోజుల్లో అలాటి కష్టనష్టాలకు ఎదురీది నిర్మించబడ్డ 'ఆశయాల' కథయిది. అమాయకుల ఆక్రందనలూ స్వార్థపరుల దురంతాలూ అనాదిగా వినిపిస్తూనేవున్నాయి. ఆధునికయుగంలో-సాగుతున్న సామ్యవాదప్రగతిలో వాటికి పరిష్కారాన్ని నిర్దేశించడమే యీ కథాకథన లక్ష్యం. శ్రీ దిడ్డి శ్రీహరిరావు ఆత్మశుద్ధితో నిర్మించిన చిత్రం "ఓమనిషీ తిరిగిచూడు"

బంధాలు - బంధుత్వాలు

తమిళంలోంచి తెలుగులోకి వస్తున్న డబ్బింగ్ చిత్రాలకు, ముఖ్యంగా శివాజీ చిత్రాలకు గిరాకీ ఎక్కువైంది. వాటిలో కొన్ని తెలుగులో తయారైన స్ట్రయిట్ చిత్రాల్నికూడా తలదన్ని నడుస్తున్నాయి. తమిళంలో దెబ్బతిన్న రాజరాజచోళుడు తెలుగులో విజయఢంకా మ్రోగించింది. అల్లు రామలింగయ్య డబ్‌చేసిన బంగారు పతకం లక్షలు మిగిల్చింది. ఇది కేవలం శివాజీగణేశన్‌కు వున్న డిమాండ్ మాత్రమే కాదు. శివాజీ ప్రతిభకు కళావాచస్పతి జగ్గయ్య గొంతు బంగారానికి తావి అబ్బినట్టుగా తయారైంది. డబ్బింగ్ చిత్రాల అఖండవిజయంతో శ్రీ జగ్గయ్యకు తీరుబడిలేకుండాపోయింది. శ్రీ జగ్గయ్య కంచుకంఠాన్ని మరింత ముచ్చటగా వింటారు ప్రేక్షకులు రానున్న శరవణభవ ఆర్టు ప్రొడక్షన్స్‌వారి'బంధాలు-బంధుత్వాలు'చిత్రంలో. శివాజీ, జయలలిత నాయక నాయకీమణులుగా నటించిన మణిపూసలాటి చిత్రమిది. రాజశ్రీ సంభాషణలు రచించిన యీ చిత్రానికి నిర్మాత చుండి వెంకటాద్రి. నిర్వహణ యం. కేశవరావు.

మరో హీరోల పరిస్థితి :

నాగేశ్వర్రావూ రామారావూ హీరోలుగా తమ స్థానాల్ని యిప్పటికీ అదే స్థాయిలో నిలబెట్టుకోగలిగారు. తర్వాత వచ్చిన జత శోభన్‌బాబూ కృష్ణా 'హీరోలు' అనిపించుకుని ఆ వైభవాన్ని బలపర్చుకున్నారు. తర్వాత వచ్చిన మురళీమోహన్ రంగనాథ్ మూడో తరం 'హీరోలు'గా పేరు తెచ్చుకుని ప్రసిద్ధిలోకి వస్తున్నారు. ఇటు రామకృష్ణ అటు చంద్రమోహన్ మాత్రమే ముందడుగూ వెనకడుగూ వేస్తూ అప్పుడప్పుడు 'త్రిశంకు' స్వర్గంలో పడిపోతున్నారు. నారాయణరావు, నరసింహరాజుల భవిష్యత్తు యింకా ఖచ్చితంగా తేలలేదు.

ఎడిటర్స్ మెయిల్

ఎస్. ఆర్. అవధాని—రాజమండ్రి

వయస్సులోవున్న ఓ అబ్బాయికి సడన్‌గా ఎక్కడో ఓ వయస్సులోవున్న అమ్మాయి తటస్థపడి అన్నయ్య వరస పెట్టేస్తుంది సినిమాల్లో. తర్వాత ఆ అబ్బాయి ఆ అమ్మాయిని యింటికి తీసుకుపోయి ఆశ్రయమిచ్చి, 'చెల్లాయి'గానే చూసేసుకుంటాడు. ఒకళ్ళ కొకళ్ళు తెలియని అమ్మాయీ అబ్బాయీ ఓ కప్పుక్రింద అన్నాచెల్లెళ్ళుగా జీవించడం సాధ్యమే నంటారా?

డైలాగులు రాయమని అడిగారు ఒకరిద్దరు నిర్మాతలు నన్ను. సాధ్యంకాని యిలాంటి సంగినంగి కథల్లో మన కలం కదలదు గనుక ఓ నమస్కారం పెట్టేశాను. పరస్త్రీని పవిత్రమైన భావంతో చూడగలిగే నపుంసకులు కొద్దిమంది వుంటారు. మీరు చెప్పింది అక్కడ మాత్రమే సాధ్యం. ఒకప్పుడు నన్నో అమ్మాయి అన్నయ్యా అనేసింది సడన్‌గా వరస పెట్టేసి. "వాంఛ వున్నా ఎప్పటికీ నీ జోలికి రాను నేను. ఆ వరసమాత్రం పెట్టకు ఒప్పుకోను" అని చెప్పేశాను. రెండు నెలలు పోయాక ఓ శుభముహూర్తంలో మందు కొట్టించి మాంచిలంగాలో నూరి మంచంమీదకు లాక్కుంది ఓ అవసరం కోసం! నా చెల్లెలు కానిదానికి నేను అన్ననుకాను. కాలేను. వరసలు తాత్కాలికాలు. పరాయి వాళ్ళయిన తర్వాత ఏ అర్ధరాత్రో జరిగేది జరక్క తప్పదు!

ఒకణ్ణి ప్రేమించి యింకొకణ్ణి పెళ్ళాడి కాపురం చేస్తున్న ఆడదానికి మధురమైన గతస్మృతులు గుర్తుకు రావంటారా?

ఎందుకు రావు?— వచ్చినప్పుడల్లా వేడియోలోడూరిపోయి గతస్మృతుల్ని దూరంగా తోసి పారేసుకోగలిగే నేర్పు ఓర్పు ఆడదానికే వుంటాయి. గతస్మృతులే కాదు - ఆ గతపురుషుడే తటస్థపడ్డా ఏమీ ఎరగనట్టూ చూడనట్టూ తప్పించుకుపోగల మన ధైర్యం కూడా వాళ్ళకే వుంటుంది!

సంసారం చేసుకుంటున్న పిల్ల పెళ్ళికి ముందు ప్రేమాయణం సాగించినవాడితో లేచిపోయింది! మీ కామెంట్?!

కుళ్ళు బ్రతుకంటే కిట్టని ఆ పిల్లని క్రింద పారేసి కాళ్ళు పట్టుకుంటాను ఎక్కడుందో చెప్పండి! నిజానికా మొగుడు మహా అదృష్టవంతుడు. తన కింద పడుకుని మరొకడి గురించి ఆలోచించే ఆడదాన్ని చేసుకోలేదు!!

వి. రమేష్‌కుమార్—తణుకు

శర్మాజీ! నాకు తెలుసు-మీరు అక్కినేని అభిమాని. రాతల్లో మాత్రం కృష్ణకు ఆప్త మిత్రునిలా మసులుతారు. మిగతావారితో పోల్చితినిబట్టి వ్యవహరిస్తారు. యా మై కరక్టా?

నేను అక్కినేని అభిమానిని. అంత వరకూ కరక్టు. ఆయన శ్రీనివాస్ అభిమాని. కారణాలు మీరు ఊహించు కోగలరు. ఇక కృష్ణ విషయమంటారా— కల్లాకపటం తెలియని పరిశుద్ధాంత రంగుడు. అతనిలో ఏదైనా లోపం కనిపిస్తే అది అతనిది కాదు. అతని పొజిషన్‌ది. కనుక అభిమానించడం సర్వసహజం. 'తక్కిన'వి జడ పదార్థాలు. సంపాదించుకుంటారు— మూల పారేసుకుంటారు - పోగొట్టుకుంటారు- పట్టించుకోరు పరిసరాల్ని గురించీ నవ్వుతూ బ్రతకాలన్నదాన్ని గురించీ!!

కర్ణను కురుక్షేత్రం కొట్టగలదని మీ ఉద్దేశ్యమా?

కురుక్షేత్రం దేన్ని కొట్టడానికీ తియ్యడం లేదు. పురాణ పాత్రల్లో రామారావుగార్ని కొట్టాలనుకునేంత మూర్ఖుడెవడూ లేడిక్కడ. కళలో కాంపిటీషన్ అభిలషణీయమే కదా! చూద్దాం సరదాగా సంగమేమిటో ఏది దేన్ని కొడుతుందో! బ్రహ్మాస్త్రం పాశుపతాస్త్రంలాగ దేని సమర్థతమీద అది నిలబడుతుందేమో ఎవరు చెప్పగలరు!?

డబ్ల్యు.రఘునాధరాజు — వాయిల్పాడు

మీ మంజుల ఎవణ్ణో పట్టుకుని భాగ్యనగర్ చెక్కేసినట్టు వార్త. నిజం చెబుతారూ?

ఆడదానికి కావలసింది డబ్బూ, ఐశ్వర్యమూ, అంతస్తూ యివి మాత్రమే కాదు. యివన్నీ వున్నవాణ్ణి ఒదిలేసి ఏమీ లేనివాడితో యేదో మత్తుమత్తుగా మూలుగుల మధ్య యివ్వగలిగినవాడితో చెక్కేసిన వాళ్ళెంతమంది లేరు! దిగేస్తే పదించిలు గుసపంలాదూసుకు పోగలమగాణ్ణివదిలేసిచీరపాడుచేసుకుందుకు చెక్కేసే ఆడదుంటుందంటే నేను ఒప్పుకోను. మా మంజుల ఉరువు బరువులకూ, చుట్టుకొత్తలకూ కావలసింది 'ఎవడో' కాదు. ఆ ఎత్తుపల్లాల్లో స్వర్గాన్ని చూపించగల మొనగాడు! ఒక చోట పూర్ణసంతృప్తి పొందిన ఆడది అక్కడే చస్తుందిగాని ఆరొందలమైళ్ళు పోగు! ...



బరువులకుతగ్గ వెడల్పూ దానికితగ్గపొడుగూ అంతకు తగ్గ అందమైన పెద్ద ముఖమూ వున్నఆడపిల్ల ఎంతలావెక్కినా లావుఅనిపించదు. మహాసముద్రంలాటి సెక్సు కె. ఆర్ విజయసొత్తు. తల్లిమనసులో చూస్తారు యీపిల్ల సొష్టవాల పొగరును ప్రేక్షకులు! ఎంత చూసినా-కాదు-ఎంత చేసినా తనివి తీరని ప్రబంధ కన్య!

ముక్కాలి పీటమీద కూర్చుని అటో కాలూ యిటోకాలూ పారేసి రూడిస్తోంది!!

కె. ఎస్. రావు—రాజోలు

పాపం, కృష్ణ! దేవదాసు పెద్ద దెబ్బతినిపించింది. రామరాజ్యంలో రక్తపాశం మరో దెబ్బ. దేవుడే గెలిచాడు ఎలా వుందోగాని తుఫాన్‌లో పడింది! అయిపోయినట్టేనా?!

ఆపదలందుధైర్యము, అంచిత సంపదలందు తాల్మి, భూపసభాంతరాళమున పుష్కలి వాక్చతురత్వమూ వగైరా వగైరా భర్తృహరి చెప్పినవన్నీ వున్నవాడు ఎప్పటికీ "అయిపోడు!" అల్లూరి సీతారామరాజు వంటి అత్యున్నత చిత్రాల్ని తీసిన నటుడు అయిపోవాలని కోరుకుంటున్న మీ సహృదయానికి సిగ్గుపడుతున్నాను!

తారచేసే వ్యభిచారానికీ వ్యభిచారిచేసే వ్యభిచారానికీ భేదం ఏమిటి?

తార పెద్ద బంగళాలో చేస్తుంది. వచ్చిన వాడివల్ల ప్రొద్దున్నకొక పెద్దయింపాలా కారో, మరో బంగళాయో కంటుంది. గేట్లో ఘూర్కా కాపలా వుంటాడు. దమ్ముండదెవడికీ అటు పోవడానికి. వ్యభిచారి మనుగడ కోసం వ్యభిచ

తొలివయసు తరితీపుల రోజా రమణి 'ముత్యాల పల్లకి'

శ్రీ ఎం. ఎస్. రెడ్డి ఆశుకవితా ప్రవంతికి ఆనకట్టలేదు. సాహితీ సంపద కొందరిసొత్తు. దానికి భావోద్రేకం కూడా జతపడ్డ శ్రీరెడ్డివంటి సరసులు బహుకొద్ది మంది. ఆయన తీసిన చిత్రాల్లో యింతవరకూ కథ కంటె కళాత్మకదృక్పథం కథాశిల్పం ఎక్కువగా చూశాం. అయితే ఆ చిత్రాల్ని ఎక్కువగా జీర్ణించుకోలేక పోయారు జనం. శ్రీరెడ్డి మహామొండి. నిజానికది గుండె కాదు. 'ఈసారి చూద్దాం ఎందుకు నెగ్గనో' అని తనమీద తనే పందెం కాసుకుని తీశారిప్పుడు 'ముత్యాల పల్లకి'. పేరెంత హృద్యంగా వుందో చిత్రం అంత ముచ్చటగా తయారైందని వినికిడి. ఆరాధన విజయ గర్వంతో బి. వి. ప్రసాద్ మరో అడుగు ముందుకు వేశారిందులో అంటున్నారు. కళావాచస్పతి శ్రీ జగ్గయ్య చిత్ర కథలో కీలకస్థానాన్ని కడు చక్కగా నిర్వహించారు. నారాయణ రావు రాజబాబు చక్రపాణి రాజనాల మాడా కె. వి. చలం సెక్సుబాంబు జయసుధ తొలివయసుతరితీపుల రోజారమణి మమత రమాప్రభ పండరీబాయి వగైరా కథారథసారధులు. తెలుగు వారిని ఒక వూపు వూపుతుంది చిత్రం అనిపిస్తోంది వార్తలు వింటుంటే.

ఎడిటర్స్ మెయిల్

రిస్తుంది. వీధి తలుపు వీధిలోకి వుంటుంది. ఎప్పుడైనా ఎవడైనా కొట్టగలడా తలుపు. పట్టుబడిపోతుంది కంగారుగా కన్నీళ్ళతో. మర్నాడు మూడొందలు జుర్మానాగాని హోమ్‌లో యింప్రిజన్‌మెంటుగాని యీ అభాగ్యురాలికే. ప్రభుత్వోద్యోగులకు హృదయం వుంటే మన సోషలిజం యిలా వుండదు: ఆలోచిస్తే నైతికంగా ఎక్కడున్నామన్న బాధ కలుగుతుంది: ఏది నీతి ఏది అవినీతి అన్నది ఏ చట్టానికీ దొరకడం లేదు!!

వ్యభిచారానికి మీ నిర్వచనం?

డబ్బుకోసం ఒళ్ళమ్ముకోవడం!

అందమైన ఆడపిల్ల కనిపిస్తే మిల్టరీవాళ్ళు ఒదిలిపెట్టరంటూనే చంద్రకళ తను మిల్టరీ వాళ్ళతో కొండల్లోకి పోయాననీ (కాశ్మీర్ షూటింగ్సులో) తనకోసం నిర్మాతలూ అయినవాళ్ళు తెగ వెతికేశారనీ చివరికి మిల్టరీవాళ్ళు అతి గౌరవంగా తనను తన కేంపుకి చేర్చారనీ చెప్పింది ఒక పత్రికలో. మీ కామెంట్?

చలి ప్రదేశాల్లో ఏదైనా సంభవమే. ఆమె కోరితే ప్రొడక్షన్ తాలూకు వాళ్ళు పదిమంది వచ్చేవారు సహాయంగా సరదా తీర్చడం కోసం: మిల్టరీ వాళ్ళమీద ఆమెకేర్పడ్డ నమ్మకానికీ అభిమానానికీ అభినందిద్దాం. మిల్టరీ వాళ్ళుకూడా మనుషులే. ఆమె ముందుగా అనుకున్నంత కిరాతకులు కారు! ఇంత చదువుకున్న చంద్రకళకు మొదట ఆ అభిప్రాయం ఎందుకేర్పడిందో, ఏర్పడ్డప్పటికీ నిర్భయంగా ఎలా వెళ్ళిందో అదే అంతు పట్టడం లేదు ఎంత ఆలోచించినా! ఏమైనప్పటికీ ధైర్య స్థయిర్యాలుగల పిల్ల అని ఒప్పుకోక తప్పదు!! ఏదైనా సాహసం చేస్తేనేగదా సరదాతీరేదీ సంగతులు తేలేదీ!!

ఓ అమ్మాయి వ్యభిచారం చేస్తుంటే పట్టుకున్నాడు ఓ ఆఫీసరు. కోర్టువారు అయిదు వందలు జుర్మానా వేశారు. ఆమెదగ్గరడబ్బు లేదు. చిత్రమేమిటంటే ఆడబ్బుకోర్టులో ఆ ఆఫీసరే కట్టేశాడు. ఏమిటంటారు కథ?

ఆతర్వాత ఆఉద్యోగి ఉద్యోగం ఊడిపోవడం, యీఅమ్మాయి మీదే ఆధారపడి బ్రతకడానికి సిద్ధపడడం, ఏరోజో ఏకాగడాశర్మో వెడితే కాగడాశర్మకు కేరియర్స్ మోసేది కూడా అతడే కావడం అన్నీసవ్యంగా సాగిపోతాయి! కక్ష తీర్చుకుందుకు కూడా ఆడది ఎంతైనా ఒలక బొయ్యగలదుప్రేమ!! 'నన్ను పట్టుకుంటావురా' అన్న కోపంతో అంతప్రేమ నటించి ఒక రోజున నడివీధిలో ఒదిలేస్తుందిఆ ఆఫీసర్ని! ఆ తర్వాత ఆ ఆఫీసరు అదే బిజినెస్‌లో బ్రతక్క తప్పదు. ఆ అమ్మాయి ఎవరోగాని అనదర్ క్లియోపాట్రా!!!



పసందైన పెళ్ళాల్ని పడగ్గదుల్లో వాళ్ళకర్మకు వాళ్ళనొదిలేసి చాటుమాటుగా పనిమనిషి చెంగుపట్టుకునే వాళ్ళు, కొందరు లేకపోలేదు. జిలుగు వలుగుల్లో మిసమిసలుకులికే సుందరాంగుల్ని ప్రాసాదాల్లో ఒదిలేసి నట్టడవిలో నారచీరల్లో తిరిగే సీతనెందుకు ఎత్తుకుపోయాడు రావణుడు అన్నప్రశ్నకు కూడా సమాధానం అంతే: పి. ఎస్. ఆర్. వారి మధుర మనోజ్ఞ వర్ణచిత్రం 'సీతారామావనవాసం'లో మండోదరిగా సరోజాదేవి:

సి. హెచ్. వి. ప్రసాదరావు -కాశీబుగ్గ

నేనొక అమ్మాయిని ప్రేమించాను. ఆమె కూడా చూపుల్నిబట్టి నన్ను ప్రేమిస్తోంది అనే అనుకుంటున్నాను. ఆమె నన్ను ప్రేమించిందీ లేనిదీ ఎలా తెలుసుకోవడం?

చూపులు రెండు రకాలు. ఒకటి ప్రేమకు చెందిన చూపు. రెండోది కాంక్షకు చెందిన వయస్సు చూపు. ఏదైనా ఫరవాలేదు. మీరుకూడా చూపు నిలబెట్టి కాస్సేపుచూసి 'ఏం చెబుతావ్' అన్నట్టుగా అడిగెయ్యండి కళ్ళతో. తలుపు చాటుకి తలదూర్చుకుని మళ్ళీ మీకేసి చూసిందా తర్వాత జరగవలసిన దానికి ఏర్పాట్లు చేసేసుకోండి పకడ్బందీగా. అంతగా చూసేదైతే ఎప్పుడూ కాదనదు మీకు ఖలేజా వుండాలేగాని. నాకూ ఇలాంటి సందేహమే వచ్చింది ఓ రోజున ఓ అమ్మాయి దగ్గర. ఉరుపుబరువుల మామంజుల సడన్‌గాబజారుకెళ్ళిందొక రోజున పదమూడేళ్ళ దూరపు చెల్లెల్ని యింట్లోఒదిలేసి ఏం జరుగుతుందిలే అన్నట్టుగా. ఆ పిల్ల ద్వారబంధం దగ్గరే నిలబడింది కళ్ళల్లోకి కళ్ళు యిచ్చేసి. చదరంగం ఆడుకుందాం రమ్మన్నా. ఆడుతుంటే చెయ్యి టచ్ చేసి చూశాను. సిగ్గుతో సగం సగం ఒప్పుకోలుగా తల దించుకుంది సుఖం కోసం అన్నట్టుగా ముఖం పెట్టి! అమాంతంగా వచ్చేసింది మధ్యలో మంజుల. ఇంకేం చేస్తాను!—కాని అంతలోనే కలిసొచ్చింది అదృష్టం. శర్మగారికి వేన్నీళ్ళు పెట్టు అంది ఆ పిల్లని మంజుల. తువ్వాలు కట్టుకుని నేనే ముందుగా పోయి వెయిట్ చేస్తున్నాను బాత్ రూమ్‌లో. ఆ పిల్ల వేన్నీళ్ళు పోస్తున్న సమయానికి మా మంజుల మాంచి మజాలో వుంది ఓనవల చదువుకుంటూ.ఆ బాత్‌రూమూ ఆ సంఘటనా మరచిపోగలమా!!ధైర్యే సాహసే లక్ష్మీ! ప్రయత్నించండి. వీలైతే పెళ్ళికి సిద్ధం కండి!!

ఆర్.శ్రీరామచంద్రమూర్తి - వినుకొండ

మగవాణ్ణి చూడగానే ఆడది పైట సర్దుకుంటుందెందుకు?

మరింత రెచ్చగొట్టడానికి. దూరత్వంలో సాన్నిహిత్యాన్ని వ్యక్తం చెయ్యడానికి! ఆడవాళ్ళ సర్దుళ్ళకు సహజంగా అర్థాలు వేరు. మనం చూస్తున్నాం అన్నప్పుడే ఆమెకి తృప్తి!!

యం. కె. మూర్తి-రాజమండ్రి

కుటుంబ నియంత్రణ గురించీ భూసంస్కరణల గురించీ అప్పట్లో అన్ని లెక్చర్లు దంచేసిన శ్రీ రామారావు తాతమ్మకలను నిషేధించాక ఒక్కమాటైనా మాట్లాడలేదు ప్రభుత్వ వైఖరి గురించి. కారణం?

మాట్లాడినదానికే యింత ములిగింది: ఇంకా మాట్లాడితే కరుణానిధి ప్రక్కన కూర్చోక తప్పదనిపించి వుంటుందా మహనీయుడికి: 'టాక్‌లెస్-వర్క్ మోర్' అంటోంది ప్రభుత్వం. వినలేదయని! అంతేగదా మరి రిజల్టు!!

తాతమ్మకలకు ఉత్తమకథ ఎవార్డుయిచ్చింది ఆంధ్రప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వం రెండు మాసాలు నిషేధించింది! మీ కామెంట్?

ధైర్యస్థైయిర్యాలతోతీసినఉత్తమగాథలు బేన్‌కాక తప్పదని అనుకోవాలి మనం!!

జయసుధమీద మీ అభిప్రాయం?

చెప్పడానికి శ్రీనివాస్ అడ్డొస్తున్నాడు! శ్రీనివాస్ అంటే నాకు మహ చెడ్డ భయం!

(తరువాయి 11 వ పేజీలో)

"హేమ పెట్టిన యిబ్బందులు మరచిపోయాను"

—ఆనందమోహన్

అమెరికాలో వాస్తుశిల్పశాస్త్రాన్ని అభ్యసించి తెలుగు తెరకు కథాశిల్ప శాస్త్రాన్నిసమర్పించాలన్న ఉత్సుకతతో శ్రీ బి. ఎన్ రెడ్డి'పెళ్ళికాని పెళ్ళి' చిత్రాన్నిఅందించ బోతున్నారుమనకు. పై వాక్యం మితిమీరినపొగడ్తగాకనిపిస్తున్నప్పటికీయదార్థమన్నది ఆచిత్రం చూసిన ప్రేక్షకులు అంటారనడంలో అతిశయోక్తిలేదు. ఈచిత్రంలో బేబీ సత్యవల్లి అనే నూతనతార యింత వరకూ కెమెరా అంటేఏమిటోచూడనప్పటికీ అసాధారణంగా నటించిందంటేనూ ప్రేక్షకులుఒకటికిమూడు జేబురుమాళ్ళు తీసుకుపోవలసి వస్తుందంటేనూనమ్మాలిప్రేక్షకులు. నిర్మాత చలన చిత్ర పరిశ్రమలో అనేక రంగాల్లోఅపారంగా అనుభవం గడించిన శ్రీ ఆదిరాజు ఆనందమోహన్. శ్రీధర్ హేమాచౌదరి ప్రధానపాత్రధారులు. తక్కిన కొత్తతారలంతా యాభై చిత్రాల్లో పనిచేసేనంత ఎక్స్‌పీరియన్స్ ప్రదర్శించారు. దర్శకులు కూడా ఆనంద మోహనే'హేమతోపడ్డఇబ్బందులు మరచిపోయాను నా చిత్రం నేను చూసుకుని. అంత సంతృప్తి కలిగింద'న్నారాయన. నిర్మాతలు ఎంతగాశ్రమపడ్డాహేమకు పేరుతధ్యం అన్నవార్తకూడా వినిపిస్తోంది!!

గాలి కబుర్లు

హలో! రాజూ! ఎలా వున్నావ్? మరీ బిజీ అనుకుంటూ? ఏ సినిమాలో చూసినా నువ్వే?!

సినిమాలు కావలసినన్ని వున్నాయ్. క్షణం తీరుబడి వుండడంలేదు!

ఏమైనా ఓ లకారం వుందా బేంకులో?

లకారం బేంకులో లేదు. చేతిలోనే వుంది-ఏంచెప్పమంటావురా యీ అవస్థ! వందకాగితం చూసి ఆర్నెల్లయి పోయిందంటే నమ్ము!

అదేమిట్రా! యిన్ని సినిమాల్లో నటిస్తూ?

అంతేరామరి! వెయ్యో అయిదొందలో ఖర్చులకు పట్టుకొచ్చి స్టూడియోలకు అప్పుపెట్టి పెద్దవాళ్ళకాళ్ళుపట్టేసుకుని నాబోటిగాళ్ళకు ఎగనామం పెట్టేసి రెండు రోజులో మూడు రోజులో మాటింగు జరుపేసుకుని షూటింగైపో యిన సాయంత్రానికి క్వార్టర్ బాటిల్ కోసం ఎవడుదొరుకుతాడా అని పడి గాపులుపడి ఎదురుచూస్తున్నాడు యీ నాటి నిర్మాత!

ఎవడు తియ్యమన్నాడు వీణ్ణి సినిమా?

ఎవడు చెయ్యగలిగిందైనా యీ వ్యాపారమేగదా! మరో వ్యాపారానికంటే స్కిల్ కావాలి! అంటే బుర్ర!

ఏమిటో చెబుతావ్! సినిమా తియ్యడానికే కదా బుర్ర కావాలి?

బుర్రలు మార్చగలిగితే చాలు. ఆ బుర్ర వుంటే సినిమా దానంతట అదే చుట్టుకు పోతుంది రీళ్ళలో!

భలేవాడివిరా! ఇంకేమిటి విశేషాలు? శోభన్ బాబు బాగా యిరుక్కున్నాడట ఇన్‌కమ్ టాక్సు గొడవల్లో? ఏమాత్రం దొరికిం దిరా?

పదని కొందరంటారు. అబ్బే మూడే అని కొందరంటారు. ఎంతన్నది వాళ్ళూ చెప్పరు. ఆయనా చెప్పడు! పోయిందిపోగా రేపు మరోపదో పది హేనో పెనాలిటీకూడా పడుతుందంటు న్నారు ఆయన శ్రేయోభిలాషులు!

శ్రేయోభిలాషులైతే విచారించాలిగాని ప్రచారము ఎందుకురా?

ఇంకొకడికి పోతే తనకు వచ్చినట్టేరా యీ పరిశ్రమలో! ఒకడు బాగుండా అని యింకొకడు కోరుకోవడం తప్పు- అథవా నాలాటివాడుఅయ్యోపాపం అని సానుభూతి చూపించాడనుకో - అంతే వాడి సంగతి! భగవంతుడు కూడా క్షమించడు!

మంచి పరిశ్రమరా బాబూ! కృష్ణకూడా దొరికిపోయాడా?

ఏముంది కృష్ణదగ్గర దొరికిపోవడానికి? అదేమిట్రా! ఇన్ని సినిమాలు తీస్తున్నాడు. యిన్ని సినిమాల్లో నటిస్తున్నాడు!

అవును - నటించేది సినిమాల్లో పెడుతున్నాడు. సినిమాలంటావా - ఒకటి లాభిస్తే రెండోది మింగేస్తుంది! డబ్బు అంతా ఎక్కౌంట్లలోనే వుంటుంది గాని యింట్లోగాని చేతిలోగాని వుండ కోడు. నిజం చెప్పాలంటే మహా సోషలిష్టు!

అందుకేరా అతనికంత మంచి పేరుంది. దాచుకుని ముసగబెట్టుకుంటే నిలబడు తుందా? ఇంకేమిటి? కృష్ణ కురుక్షేత్రం తర్వాత సినిమాస్కోప్‌లో ఛత్రపతి శివాజీ తీస్తున్నాడట?

తీస్తాడు! అతనికేం? ఒకందుకు మెచ్చుకోవాలి అతన్ని. చారిత్ర్యకాలంటే మహామోజు. సొంతంగా శివాజీతీస్తూ తనుతీద్దామనుకున్న గోనగన్నారెడ్డి సబ్జక్టును రామానాయుడికి అప్పగించి తాను గన్నారెడ్డిగా నటిస్తున్నాడుకూడా!

భలేసంచలన కారుడురా మొత్తంమీద! పెద్దపెద్ద హీరోలు చెయ్యలేని సాహసాలు చేసేస్తున్నాడు! అప్పనూ-జమున పూర్తిగా హైద్రాబాద్‌కు మార్చేస్తోందట మకాం?

అంటున్నారు. నేనూ వింటున్నాను. ఏంచేస్తుంది మరి యుగం మారిపోయి తను కావాలంటూ ఎవడూ రాకపోయాక?

అంత టేలంటున్న అందగత్తెను ఎలా కాదనుకోగలుగుతున్నార్రా యీనిర్మాతలు?

నిర్మాతలకి కావాలి. వచ్చిన చిక్కల్లా టాప్ హీరోలకి కుర్రపిల్లలూ కొత్త పిల్లలూ కావాలి. శోభన్‌కీ కృష్ణకీ ఆమె పెద్దదైపోయింది! రామకృష్ణలాటివాళ్ళు కుర్రపిల్లాళ్ళలా కనిపిస్తారు ఆమె చీర కట్టుకుంటే?

ఇంతకీ ఆమె కథ అయిపోయినట్టే అంటావు?

ఛా! ఛా! ఎందుకలా అనుకోవాలి? రేపేంజరుగుతుందో ఏపిక్చరొస్తుందో ఆ పిక్చరుతో మళ్ళీ ఎన్ని పిక్చర్లు వస్తాయో ఎవరు చెప్పగలరు? ఆర్టిస్టు లైఫ్‌లో సీజన్లు మారుతూ వుంటాయి. కాకపోతే ఆర్టిస్టేకాదు!

అది సరేగాని కర్ణ, కురుక్షేత్రాల్నిగురించి చాలా గొడవగా వుందిరా ఆంధ్రదేశంలో. ఏది గెలుస్తుందంటావ్?

అది ఆయా హీరోలకు బయటవున్న బలంమీద ఆధారపడివుంటుంది. కురుక్షేత్రంకూడా హడావిడిగానే వుంది. యిప్పటికి నలభై అయిందంటున్నారు!

అబ్బ! వస్తుందంటావురా అంతడబ్బు?

రావడంతోటీ రాకపోవడంతోటీ నిమిత్తము లేదు ఆ నిర్మాతలకి. అనుకున్నది అనుకున్నట్టుగా తీసిపారేస్తున్నారు.

బాగుంది! జయసుధ సంగతేమిటిరా యింత విజృంభించింది! ఏ చిత్రంలోచూసినా తనే విశ్వరూపం ఎత్తేస్తోంది!

ఇది ఆవిడ సీజను! బంగారంలాటి ఒళ్ళుంది. గుండెల్నిపిండేంత సెక్సుంది అన్నిటికీమించిన టేలంటుంది! అదృష్టముకూడా కలిసొచ్చింది!

అవునూ - ఆంధ్రపత్రిక శ్రీనివాస్ తెగ రాసేస్తూ వుంటాడు ఆమెగురించి! ఏమైనా బిజినెస్ అండర్ స్టాండింగా?



అభివృద్ధిలోకి రావలసిన ఆడపిల్లకి హంగుదారనే వాడొకడుండడం సహజం. అభివృద్ధికి దోహదం చేస్తాడనుకున్నవాణ్ణి ఒకణ్ణి ఆమెకప్పగించి ఆయిద్దరూ 'సుఖ' పడుతుంటే చూసి తనానందిస్తాడు హంగుదారు. ఆపిల్ల అభివృద్ధి తనఅభివృద్ధే అన్న సద్భావమే అందుకు కారణం. 'యౌవనం మురిపించింది'లో తమ సుఖాన్ని ఏహంగుదారుకో ప్రదర్శిస్తున్నట్టున్నారు కమలాహసనూ శ్రీప్రియ!

వుంటే వుండచ్చు- తప్పేమిటి? అసలు సినిమా అంటేనే వ్యాపారంగదా?

నెలకు రెండువేలు యిస్తుందట?

వెధవ రెండువేలు?! ఇరవై లక్షలతో సినిమా తియ్యబోతున్నాడిప్పుడు నాగేశ్వర్రావుతో!

జర్నలిష్టు అంటే అలా బతకాలిరా! వాడూ వున్నాడు కాగడాశర్మ — ఎంత పేరున్నా నెలకో పత్రికకూడా పారెయ్యలేడుబయట! ఇంతకీ తారలందర్లోకీ యిప్పుడు జగ్గయ్య పని బెటరనుకుంటా? అటు స్ట్రెయిట్ పిక్చర్లలోనూ యిటు డబ్బింగ్స్‌లోనూ కూడా కొట్టేస్తున్నాడు ఛాన్సు!

సవ్యసాచి! ఆయనకు ఆయనే సాటి! మనిషి ఎంత సమర్థుడో పాపం అంత మొగమాటి. పనిచేయించుకునే వాళ్ళందరూ సరిగ్గా డబ్బిచ్చి చస్తే టి. నగర్ కొనేసివుండేవాడు యీపాటికి!

ఇంతకీ-హైదరాబాదులో తెలుగు ఫిలింపరిశ్రమ నిలబడుతుందంటావా? మొత్తం అందరూ మూటాముల్లె సర్దుకుని హైదరాబాదు పోతారంటావా? మనలో మనమాట-నీకేమనిపిస్తోంది?

హీరోలకి విలువ వున్నంతవరకూ, వాళ్ళకోసం ఎక్కడికిరమ్మంటే అక్కడికి పోయే నిర్మాతలున్నంతవరకూ ఏది ఎక్కడైనా నిలబడుతుంది. ఆ తర్వాత సంగతేమిటన్నదే సందేహం! మద్రాసులో స్టూడియోలే సగంభాగం గోడౌన్స్‌గా అయికూర్చున్నాయిప్పుడు. హైదరాబాదులో స్టూడియోల సంగతి దీన్నిబట్టి వూహించుకోవచ్చు!

అదే నేనూ అనుకుంటున్నాను. కాని ప్రభుత్వం ఓ పట్టున ఒదిలిపెట్టదుగా!

అందుకే యీమాత్రంగానైనా పోతున్నారు నిర్మాతలు. ఇంతకీ నువ్వు ఆంధ్రానుంచి వచ్చావుగదా - ఏ సినిమాలు బాగా పోతున్నాయిరా?

దేవుడే గెలిచాడు బాగుంది. అమెరికా అమ్మాయికూడా నిలబడ్డట్టే. ఒకదీపం వెలిగింది ఓమాదిరి. ఇప్పుడు జనం అంతా కర్ణకోసం ఎదురుచూస్తున్నారు. అదీ కురుక్షేత్రమూవస్తే అటూయిటూ రెండువారాలు యింకో నిర్మాత బ్రతకడు. అంతవరకూ చెప్పగలను. అదేమిట్రా! అంత రామారావు నటించిన 'మంచికి మరోపేరు' యింత తుస్సున ఎగిరిపోయింది? అట్టర్ ఫ్లాప్ అనుకో!

రామారావేం చేస్తాడు దానికి! అంత గొప్పగా తీశారన్నమాట! ఆంధ్రాకి 10 లక్షలకు కొనుక్కున్నవాడు 2 లక్షలు అడ్వాన్సుయిచ్చి పిక్చరు చూశాక "పోతేపోయింది ఆరెండూ" అనుకుని ఒదులుకున్నాట్ట! పాపం గుంటూరుజిల్లా కొనుక్కున్నవాడు ముందుగా మూడు యిచ్చేసి యిప్పుడు మూడ్‌పోయి కూర్చున్నాడు! సీడెడ్ నాగేశ్వర్రావు రిబేట్ యిస్తేనే రిలీజ్ చేస్తానని-సాధించాడు ఒకరికి!

బాగుంది! వస్తాను మరి! మళ్ళీ కలుద్దాం!



అంతంత పొంగులు అందులో యిముడ్డం కష్టమేమరి! గుడ్డఖరీదు పెరిగిపోవడంవల్ల యిటీవల ఆడవాళ్ళు ప్రారంభించిన పొదుపు వుద్యమానికి నిదర్శనంగా నిలబడింది శ్రీప్రియ! కావాలి కావాలి అని కోరుకుంటూనే బద్దు ఒద్దని లొంగిపోయే ఆడపిల్ల సుఖంలో ఎటువంటి స్వర్గం వుంటుందో చూపిస్తాడు మనకి కమలాహసన్ 'యౌవనం మురిపించింది' చిత్రంలో. నవ్వినప్పుడు పళ్ళమీది పై పెదవి మరీ పైకిపోయే ఆడపిల్ల శృంగారంలో పడ్డ మగవాడు మరిబయటపడలేడు!

ఎడిటోరియల్

నీకూ బెబ్బెబ్బె, నీ అబ్బకీ బెబ్బెబ్బె!

"The congress is not afraid of China or Pakistan but is very worried about the activities of the Indian Communists who have proved beyond doubt that they are fifth columnists.........Their extra-territorial allegiance and their creed of hatred against the Government of India and the Congress deserve to be condemned..."

ఇవి ఎవడో సామాన్యుడన్న మాటలో ఏపత్రికో రాసినమాటలోకావు. ఈనాటి భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 1959 సెప్టెంబరు 9వ తేదీన పంజాబుకు చెందిన ముక్త్సర్‌లో వెల్లడించిన అభిప్రాయాలు. దాదాపు పది సంవత్సరాలనుంచీ ఆమె కమ్యూనిస్టులతో చేతులుకలిపి వ్యవహరిస్తుండడంగమనించినవారికి పైమాటలు ఆరోజున ఆవిడన్నవేనా అన్నంత ఆశ్చర్యంకూడా కలిగించింది. తొలినుంచికూడా కాంగ్రెస్‌ను విచ్ఛిన్నంచేస్తేతప్ప దేశంలో తమ ఆధిక్యత పెరగదన్న సిద్ధాంతంతో వ్యవహరించారు కమ్యూనిస్టులు. కాంగ్రెస్‌ను విచ్ఛిన్నం చెయ్యడం కోసం, వచ్చిన అవకాశాల్ని ఉపయోగించుకుని అనేకమంది కాంగ్రెస్‌లోకే చొచ్చుకుపోయారు. చివరికి విచ్ఛిన్నంచేశారు. చెయ్యగలిగారు. పాతకాంగ్రెస్ బయటకుపోయాక కొత్తకాంగ్రెస్ తననుతాను బలిష్ఠంచేసుకుంది శ్రీమతిగాంధీ. ఇప్పుడు అధికారంలోవున్న కాంగ్రెస్‌కు అన్ని విషయాల్లోనూ అండగా వుంటూ తమకు ప్రత్యర్థులనుకున్న తక్కిన పార్టీలనూ వ్యక్తులనూ ఓపికున్నంతవరకూ దెబ్బతీసారుకూడా. ఇందిరాగాంధికి భారత కమూనిస్టుల అండదండలూ - రష్యాతో రోజురోజుకీ ముదురుతున్న మన మైత్రీ అనేకమందిలో అనేక అపోహలనూ అనుమానాలనూ రగిలించాయికూడా. ఇందిర అంటే కమ్యూనిస్టుపార్టీగానూ, కమ్యూనిస్టుపార్టీఅంటే భారత ప్రభుత్వానికి కుడిభుజంగానూకూడా ప్రచారం లేవదియ్యడంలో కమ్యూనిస్టుల పాత్రకూడా ముమ్మరంగానేవుంది. మొత్తంమీద కమ్యూనిస్టుల్ని అండగా తీసుకుని శ్రీమతిగాంధీ తన రాజకీయ తంత్రజ్ఞతను నిరూపించుకుంది. ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాల్ని కూలద్రొయ్యడం కోసం ప్రతిపక్షాలు సృష్టించిన ఆందోళనలనూ అరాజకాలనూ గుండెబలంతో ఎదురుకుంది. ప్రతిపక్షాలు సృష్టించిన కల్లోలం నిజంగా ప్రతిపక్షాలది కాదు. ఒకనాటి దేశనాయకుడూ స్వాతంత్రయోధుడూ ప్రజాభిమానాన్ని విపరీతంగా కొల్లగొట్టుకున్న వ్యక్తీ అయిన శ్రీ జయప్రకాష్ ప్రబలశక్తి అయాడు యీ ప్రతిపక్షాల ఉద్యమాలకు. జయప్రకాష్ అనుసరించే పంథా నచ్చకపోయినా, ఆయన సృష్టించే కల్లోలంలో నలిగిపోతున్న ప్రభుత్వాధినేతల్లో ఒక్కరూకూడా ఏనాడూ ఆయన్నిగురించి పల్లెత్తుతప్పుడుమాట అనడానికి సాహసించలేదు. ఆయనవ్యక్తిత్వమది. ఎంతరెచ్చగొట్టినా శ్రీమతి గాంధీకూడా ఏనాడూ నోరుజారలేదు. అక్కడే ఆమె అంతస్తు పెంచుకోగలిగింది. స్వాతంత్ర్య సముపార్జనోద్యమంలో బ్రిటిష్‌వారికి తొత్తులుగా వ్యవహరించిన కమ్యూనిస్టులు జాతీయనాయకుడు జయప్రకాష్‌ను "రియాక్షనరీ" అన్నారు. "ఫాసిస్టు" అన్నారు! శ్రీమతి గాంధీ జయప్రకాష్ జబ్బులో వున్నప్పుడు - అంతకు ముందు ఎంత గొడవ జరిగినా - జయప్రకాష్‌కు తొంభయ్‌వేలుపెట్టి 'డయాలిసిస్' మిషన్ కొనియిచ్చినప్పుడు కిక్కురుమనలేదు మళ్ళీ వీళ్ళు. ఆ ముసలాడికి ఆరియాక్షనరీకి ఆ ఫాసిస్టుకు యింత ఔదార్యం చూపవచ్చునా అని ప్రశ్నించలేకపోయారు!

ఎమర్జన్సీ డిక్లేర్ చెయ్యడంతో ప్రతిపక్షాలు పడుకున్నాయి. ఆందోళన కర్తలు అరెస్టుల పాలయారు. ఇంక మనదే రాజ్యం అనుకుని వుండచ్చు కమ్యూనిస్టులు. రాష్ట్రప్రభుత్వాల పైనందిన కార్యకలాపాల్లోనూ, సెంటర్‌లోకూడా ఎవరుండాలి ఎవరుండకూడదు అన్న నిర్ణయాలు తీసుకోవడంలోనూ ఎంతో ముందుకుపోయారు! 'ఇక నేగీసినగీత దాటగలదా' అనుకున్నారు కమ్యూనినిస్టుల అగ్రనాయకులు ఇందిరనుగురించి! కాంగ్రెస్ పార్టీకిచెందిన నాయకుల్లో ఎవరు రియాక్షనరీలో ఎవరు ఫాసిస్టులో చెప్పడానికికూడా ఉద్యమించారు. కుట్రలూ కుతంత్రాలతో ఏనాడైనా శ్రీమతిగాంధీ ప్రభుత్వాన్నికూడా కూలద్రోసి జయప్రకాష్‌ను అన్నట్టుగానే ఆమెనుకూడా 'రియాక్షనరీ' 'ఫాసిస్టు' అందామన్నంత ఆశలు పెంచుకున్నారు! సందట్లో సడేమియా అన్నట్టుగా మధ్యలో అమాంతంగా హఠాత్తుగా పిట్టపిడుగులా వూడిపడ్డాడు ఇందిర కుమారుడు సంజయ్! సంజయ్‌గాంధీ వీరభద్రావతారం దేశంలో ఎందరినో సంభ్రమాశ్చర్యాల్లో ముంచినా కమ్యూనిస్టుల్ని మాత్రం కంగారు పెట్టేసింది. "ఎక్కడికక్కడ సొంత సామ్రాజ్యాల్ని నిర్మించుకోకండి" అంది ఇందిర కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల్ని ఉద్దేశించి. నందినీ సత్పతి 'ప్రోగ్రెసివ్' అనీ తక్కిన కాంగ్రెస్ వాదులంతా 'రియాక్షనరీస్' అనీ కమ్యూనిస్టులుచేస్తున్న ప్రచారాన్నికూడా యీసమయంలోనే తూర్పారబట్టారు ఒక ఒరిస్సామంత్రి! దేన్నైనా నాశనం చెయ్యాలంటే అందులోనేదూరి చెయ్యాలన్న కమ్యూనిస్టుల తంత్రజ్ఞతకు సడన్‌బ్రేక్ వేశాయి సంజయ్ విజృంభణా, కాంగ్రెస్ వాదుల పరేంగితజ్ఞానమూ!

1976 డిసెంబరు 5న సహరాన్‌పూర్ బహిరంగ సభలో ప్రసంగిస్తూ సంజయ్ గాంధీ కమ్యూనిస్టుల పేరు ఎత్తకుండా యిచ్చిన హెచ్చరికగమనార్హం. "ఇంపీరియలిజం"మీదా, "ఫాసిజం" మీదా వాళ్ళు చెబుతున్న ఉడత కబుర్లను ఖండించి పారేశాడు సంజయ్. యీ చెత్తసరుకే ఆనాటి క్విట్ ఇండియా మూవ్‌మెంటులో ఇంగ్లీషువాళ్ళకి ఎంతతొత్తులుగా వ్యవహరించారో కూడా బట్ట బయలు చేశారు. కమ్యూనిస్టుపార్టీ అన్న పేరు సంజయ్ గాంధీ ప్రకటించకపోయినా క్విట్ ఇండియా మూవ్‌మెంటులో ఇంగ్లీషువాళ్ళకి తొత్తులుగా వ్యవహరించిన దెవరన్నది దేశానికి తెలుసుగదా!! చైనాతో యుద్ధం జరుగుతుంటే భారత దేశానిదే తప్పన్న ధోరణిలో 'రిజల్యూషన్' పాస్‌చేసిన కమ్యూనిస్టుల అంతర్గత స్వభావం ఇందిరాగాంధీకి ఎప్పుడో తెలుసు! ఇందిర కాంగ్రెస్‌ను అడ్డం పెట్టుకుని తక్కినపార్టీలనూ వ్యక్తులనూ కమ్యూనిస్టులు ఏ 'భవిష్యత్తు'ను దృష్టిలో పెట్టుకుని చిత్తు చేశారోకూడా ఇందిరకు తెలుసు. కమ్యూనిస్టులది విప్లవవాదం. రక్తపాతం వాళ్ళ సిద్ధాంతం. కాగా నేడుకాకున్నా రేపు ఇందిర తమను ఖాతరు చెయ్యడంలేదనుకుంటే ఎంత అరాజకా

(తరువాయి 15-వ పేజీలో)



కొంతమంది కుర్రాళ్ళు రోజూ పోతున్నారు మహాభక్తుల్లా గుడికి. ఏమిట్రా అర్ధాంతరంగా ముంచుకొచ్చింది యింతమహాభక్తి అని ప్రశ్నించాడు కాగడాశర్మ ఓ మిత్రుణ్ణి. 'నువ్వూ రా' అని తీసుకుపోయాడు ఓ రోజున. ఇలాంటి పిల్లలు నవగ్రహాల్ని చుడుతుంటే వాళ్ళవెనకాల వాళ్ళని చుట్టడం మొదలుపెట్టాడు మావాడు. రష్‌గావున్నప్పుడు మరీ ముచ్చటేస్తుంది మావాడికి తప్పించుకుపోతున్నట్టు రాసుకుంటూ చుట్టడంలో. కొంత మంది ఆడపిల్లల పెళ్ళిళ్ళకు గుడిలోనే పునాదులు పడ్డ కధలుకూడా ఎన్నో వున్నాయి. జయప్రదకు యింతభక్తి ఎందుకు పెరిగిందన్నది బాలయ్య సమర్పించే 'ఈనాటి యీబంధ మేనాటిదో' లో తెలుస్తుంది మనకు!

ఏజంట్లకు : సకాలంలో వెంటవెంటనే పైకం పంపని ఏజంట్లసుమార్చి ఆయా ప్రాంతాల్లో 1-1-77 సంచికనుంచి కొత్తవార్ని నియమించగలం. వి. పి. పి. గా కాపీలు పంపే పద్ధతి ఎంతమాత్రమూ వుండదు. కొత్త ఏజంట్లు కావలసిన ప్రాంతాల వివరాలు ఒక వారంలోగా దినపత్రికల్లో ప్రకటిస్తాము. డిపాజిట్స్‌లేని ఏజంట్లు పెర్మనెంట్ ఏజంట్లుగా గుర్తింపబడరు.

— పబ్లిషర్, కాగడా

స్పెషల్ న్యూస్

ఆచూకి తెలియని మా ప్రత్యేక విలేఖరి

(రాష్ట్రప్రభుత్వాలూ కొంతలో కొంత కేంద్రప్రభుత్వమూ ఫిలిం పరిశ్రమ అభివృద్ధికి ఎంతో సహకరిస్తున్న యీ శుభ సంవర్భంలో తమకున్న మరీమరీ సాధక బాధకాల్ని గురించి ఫిలిం పారిశ్రామికులు రాష్ట్రప్రభుత్వాలకీ కేంద్రప్రభుత్వానికీ ఒక 'వినతి' పంపుకున్నారు. ప్రభుత్వాలు ఆ 'వినతి'ని ప్రస్తుతం పరిశీలిస్తున్నాయి.

ఆంధ్రప్రభుత్వానికి కేంద్రప్రభుత్వానికీ తెలుగు ఫిలింపారిశ్రామికులు సమర్పించిన 'వినతి' కాపీ ఒకటి ఆచూకీ తెలియని మా ప్రత్యేక విలేఖరికి దొరికింది. మాపాఠకుల కోసం యిక్కడ పొందుపరుస్తున్నాం.

తెలుగు ఫిలిం పరిశ్రమలో నిర్మాతల సంఘం వుంది. తారల సంఘం వుంది. మరీ చిన్న తారల సంఘం వుంది. ఇలాటి సంఘాలు నాలుగైదు కలిసి సమర్పించిన 'వినతి' పత్రం యిది. 'వినతి' పత్రంలోని కోరికలు కడు సమంజసంగా వున్నాయన్న అభిప్రాయంతో ఏకీభవిస్తూ ప్రభుత్వాలు కూడా యీ 'వినతి'ని తప్పకుండా ఆదరించి అనుసరిస్తాయని ఆశిస్తూ యధాతధంగా యిక్కడ ప్రచురిస్తున్నాం)

"గౌరవనీయులు అమాత్యశేఖరులు అయిన శ్రీ శ్రీ శ్రీ————వారికి

————వారికి————

క్రింద ఉదహరించిన సంఘాలవారం, అందరం ఒక్కటిగా ఏకమై ఫిలింపరిశ్రమలో మాకున్నసాధకబాధకాల్ని గురించి మీదృష్టికి తెస్తున్నాం. ఇప్పటికే మాగురించి ఎంతగానో శ్రమపడుతున్న-మేలుచేస్తున్న మీమీద మా పరిశ్రమ అభివృద్ధినీ పలుకుబడినీకోరి మరికొన్ని బాధ్యతల్ని అప్పగిస్తున్నాం. అన్యధా భావించక మా విన్నపాన్ని ఆదరిస్తారనీ ప్రభుత్వయంత్రాంగానికి చెప్పి అనుసరింప జేస్తారనీ మాదృఢ విశ్వాసం. ఈ క్రింద మేము వివరిస్తున్న మా కష్టసుఖాల్ని మీరు పరిష్కరించగలిగితే-మా కోరికలు యీడేర్చగలిగితే మా పరిశ్రమ సర్వదా మీకు కృతజ్ఞత తెలుపుకుంటుంది. ఇప్పటికే అనేకరకాలుగా మీరు చేస్తున్న సహాయ కార్యకలాపాలను అభినందిస్తూ మరికొన్ని సమస్యలు మీమీద ఉంచుతున్నందుకు విచారిస్తూనే విన్నవించుకుంటున్నాం. ఈ'వినతి'ని మీరు 'కన్సిడర్' చేస్తే పరిశ్రమ బట్టకట్టుకుని కనబడుతుంది ప్రజలమధ్య. లేహ అర్ధనగ్నంగానో మరీ నగ్నంగానో వుండిపోగలదన్నదే మాబాధ!

(1) నిర్మాతలందరూ లాభాలు గడించరు. చాలాచిత్రాలు విపరీతంగా నష్టపోతున్నాయి. లాభాలు గడించిన నిర్మాతలు కూడా ఖచ్చితంగా మీకు ఎకౌంట్సు ప్రకారం వచ్చినలాభాల్ని చూపించలేకపోతున్నారు. అది మా పరిశ్రమలో సర్వ సహజం. లాభాలు వచ్చినవాళ్ళు రాలేదని చెప్పుకున్నా బాధలేదు. దర్జాగా బ్రతగ్గలరు. లాభాలు రానివాళ్ళ సంగతే చాలా విచారకరంగా వుంటోంది.

కాగా ప్రభుత్వం లాభాలురాని నిర్మాతలకుఎంతనష్టమొచ్చిందోఆమొత్తాన్ని సబ్సిడీగాయిస్తే ఎంతో బాగుంటుంది. నిర్మాతలు బ్రతుకుతారు. పరిశ్రమ అభివృద్ధి చెందుతుంది.కాగా ప్రస్తుతం మీరు తెలుగుదేశంలో తీసేచిత్రాలకు యిస్తున్న సబ్సిడీ లక్షరూపాయల్ని రద్దుచేసి మొత్తంనష్టాన్ని సబ్సిడీగాయిస్తే లాభాలు చూపించే నిర్మాతలుండరనీ నష్టపోయేనిర్మాత అంతకంటె వుండడనీ పరిశ్రమ తరఫున మీకు హామీ యిస్తున్నాం. పరిశ్రమ అభివృద్ధిని సర్వదా కోరే మీకు యీ నష్టాల మొత్తం - ఒకే ఒక్క ధవిళేశ్వరం ఆనకట్ట కొత్తగాకడితే ఎంతవుతుందో అంతకూడా కాదని మనవి చేస్తున్నాం.

(2) ఒక్కొక్కనిర్మాత ఏవో ఏవో భరోసాలతోపదిహేనువేలు పెట్టుబడితోనే పిక్చరుప్రారంభించేస్తున్నాడు. ఆ తర్వాత యింకా పెడతానన్నవాడు పెట్టకపోతే అతడి భవిష్యత్తు ఏమిటి? అటువంటి నిర్మాతలుపోతే ఫిలింపరిశ్రమ భవిష్యత్తు ఏమిటి?కనుక ప్రభుత్వం ఒకరీలూ రెండురీళ్ళూ అయిన చిత్రాలను పూర్తిచేసుకుందుకు ఏ స్టేట్‌బేంక్‌ద్వారానో దీర్ఘకాలిక ఋణాల్ని మంజూరు చెయ్యాలి. చిత్రం పూర్తయాక తప్పకుండా నష్టమే వచ్చే అవకాశాలు ఎక్కువగనుక ఆ ఋణాలను సబ్సిడీలో సగంచేసి మినహాయించుకోవాలి. ప్రతీచిత్రమూ పూర్తవుతుంది. ఋణంలోసగం సబ్సిడీలో తీరుతుంది. నిర్మాతలు పెరుగుతారు. పరిశ్రమ విస్తరిల్లుతుంది.

(3) అసలు నయాపైసా చేతిలో లేకపోయినా సినిమాతియ్యాలన్న దురదగల వాళ్ళెంతమందో వున్నారు మనదేశంలో. అందరికీ సహాకరించడం ప్రభుత్వానికీ సాధ్యంకాదు గనుక -చదువుకోని నిరుద్యోగుల్నికొందరిని డబ్బిచ్చి ప్రభుత్వమే ఎంకరేజ్‌చెయ్యడం ధర్మంగా భావిస్తున్నాం మేము. [illegible]వల్ల నిరుద్యో[illegible]సమస్యా పరిష్కారమౌతుంది. పరిశ్రమ ప్రగతీ సాగుతుంది.ఒక్క తుఫాన్‌వల్ల ఆంధ్రదేశం ఎంతనష్టపడుతుందోఅందులో సగంకూడా కాదు వందమంది నిరుద్యోగులకు చిత్రనిర్మాతలుగా అవకాశం కల్పిస్తే. జాతి పురోగతిని దృష్టిలో పెట్టుకునీ నిరుద్యోగ సమస్యపరిష్కారాన్ని దృష్టిలో పెట్టుకునీ చేస్తున్న వినతి యిది. ముఖ్యం గా'చదువుకోనివాళ్ళ'నిర్మాతలుగా రావడం ఎంతైనా మంచిది!

(4) తారలమీద ఇన్‌కంటాక్సువారు దాడులుచేసి నగదూనగలూ మోసుకుపోతున్నారు.నగదూ నగలూదొరికిపోతున్నాయి. తారల జీ[illegible]లకి గ్యారం[illegible]దు. అందుచేతవాళ్ళుసంపాదించే బ్లాక్‌మనీ భద్రంగా ఇన్‌కంటాక్సువారికి దొరికిపోకుండా ఏ సముద్రగర్భంలోనో పాతాళలోకంలోనో ప్రభుత్వాలు ప్రత్యేక పాతరలు త్రవ్వించాలి. ఆ పాతరలను ప్రభుత్వాలు మరచిపోవాలి. ఇన్‌కంటాక్సువాళ్ళకి చెప్పకూడదు. ఆర్టిస్టు బాగున్నప్పుడే నిర్మాత బాగుంటాడు. నిర్మాత బాగున్నప్పుడే పరిశ్రమ బాగుంటుంది. పరిశ్రమ బాగునే ప్రధానంగా కోరే ప్రభుత్వం ఆర్టిస్టును పాడుచెయ్యకూడదు. ఈమధ్య ఇన్‌కమ్‌టాక్సువాళ్ళకిదొరికిపోయి నగదూ నగలూ పోగొట్టుకున్నఆర్టిస్టులకు సెట్స్‌లో మూడ్ రానందున నిర్మాతలుఎన్నో ఇబ్బందులకు గురి అయారు. తార పోగొట్టుకొన్న నగదూ నగలూ దేవుడెరుగుగాని ఆతారల వలన అనుకున్న షెడ్యూల్స్ పూర్తిగాక, వారికి మూడ్‌రాక ప్రొడ్యూసర్ సఫర్ అయాడు. కాగా ప్రభుత్వం వెంటనే ఆర్టిస్టుల విషయంలో ఇన్‌కమ్‌టాక్సువాళ్ళని అదుపులో పెట్టాలి. లేహ వారికి తారల నగనూనగలూ దొరక్కుండా తగిన మార్గాలు చూడాలి. అప్పుడే సదరు ప్రముఖులు వచ్చినప్పుడల్లా తారలు నిండు నవ్వుముఖాలతోకనిపించడమూ సలకరించడం గౌరవించడంయింకేదైనాచెయ్యడం యివన్నీ సాధ్యమౌతాయి. ఈసమస్యను సానుకూలంగా పరిష్కరింపవలసినబాధ్యత పరిశ్రమ శ్రేయస్సును కోరే ప్రభుత్వం కాదనదని మా నమ్మకం! ప్రగాఢ విశ్వాసం!!

(5) ఈ పరిశ్రమకు అప్రతిష్ఠతెచ్చే ఒకే ఒక్క విషయం వ్యభిచారం. ఈ మార్గంగా డబ్బు మరింత సంపాదించుకోవచ్చునని ఆశించేతారలు లేకపోలేదు. కాని తారల్ని అనుభవించాలని వేలకు వేలతో యింపాలాకార్లతోవచ్చే మగాళ్ళు లక్షలకు లక్షలున్నారు. వెయ్యికి మించిన డబ్బూ యింపాలాకారూ ఎవరికీలేకుండా చేస్తే తారల వ్యభిచారం దానంతట అదే ఆగిపోతుంది. అయితే యీ ఆర్ధిక నిబంధన అన్నది పారిశ్రామికుల్లోని మగవాళ్ళమీద వుండరాదు. వ్యభిచారం తారచేస్తే తప్పు అనేప్పుడు ఆ తారకు వేలూ లక్షలూ యింపాలా కార్లూ బంగళాలూ చూపించి వశం చేసుకునేవాడు మరెంత తప్పుడు మనిషి? అంతేకాదు-తారలు తప్పుచేస్తున్నారన్న వార్తలు పత్రికల్లో వచ్చినప్పుడల్లా పరిశ్రమ సిగ్గుతో తలదించుకుంటోంది. తారలు తప్పుచేస్తే కోర్టులు శిక్షవిధిస్తే ఆ వార్తలు పత్రికలవాళ్ళు ప్రకటించకూడదన్న 'నిషేధం' మాపెరి ఆంక్ష ఏదైనా వుండడం ఎంతైనా అవసరం. అప్పుడే పరిశ్రమ పలుకుబడీ, విలువా, పరపతి, శీలం నిలబడతాయి. మరో ముఖ్య విషయము :- బంగళాల్లో తప్పుచేసే తారల్నీ పెద్దపెద్ద హోటళ్ళలో తప్పుచేసే తారల్నీ పట్టుకునే పోలీసు ఉద్యోగులకు ప్రభుత్వం "కంపల్సరీ రిటైర్‌మెంట్" యిచ్చెయ్యాలి. అప్పుడే యీ తారల వ్యభిచారం అన్నది అంతరిస్తుంది.

(6) కూటికిలేని చిన్న చిన్న ఛోటా తారలుచేసే తప్పుడుపనులు-వాళ్ళకు పేరు ప్రఖ్యాతులులేవుగనుక - పత్రికల్లో రాకపోయినా—యీనిందితుల్ని విధిగా నిర్బంధంలోకి తీసేసుకోవాలని మా వినతి. మరీ అయిదు రూపాయలకూ - పది రూపాయలకూ కక్కుర్తిపడిపోతున్న యీ చిన్న చిన్న వాళ్ళవల్ల అప్పుడప్పుడు ఆవేశంతో పోయే పెద్దపెద్ద బడాబడా నిర్మాతల, దర్శకుల టెక్నీషియన్స్ ఆరోగ్యాలుకూడా నాశనమైపోతున్నాయి. పరిశ్రమకు ప్రముఖ తారలూ పెద్ద దర్శకులూ నిర్మాతలూ ప్రశిద్ధ సాంకేతికనిపుణులూ మాత్రమే అవసరం. ప్రభుత్వాలు యిలాటి పరిశ్రమనే ప్రోత్సహించాలి. ఆదరించాలి. ఆరోగ్యం పోగొట్టుకుని పదిమంది ఆరోగ్యం పాడుచేసే చిన్నచిన్న తిండిలేని నిర్భాగ్యులు పరిశ్రమకే కాదు, దేశానికికూడా కళంకం. కనుక అవసరచర్యలు తీసుకుని ప్రభుత్వం యీ చిన్నచిన్న ఛోటా తారలకు పెద్దపెద్ద శిక్షలు కోర్టులువిధించేలా చట్టాన్ని సవరించాలి. విధిగా ప్రభుత్వం మా వినతిని పరిశీలిస్తుందనీ పరిరక్షిస్తుందనీ పరమౌదార్యాన్ని ప్రదర్శిస్తుందనీ ఆశిస్తున్నాం—

(తరువాయి 15 వ పేజీలో)



ఆదమరచి యీ భంగిమలో నిద్రపోయే ఆడపిల్ల ఎవరైనా ఆకర్షిస్తుంది సహజంగా. కె. ఆర్. విజయవంటి సువిశాల సౌష్టవాంగి యీ భంగిమలో పడుకుంటే యిక చెప్పాలా! రేప్ చేసెయ్యడమో రాజ్యాన్ని ధారపోసెయ్యడమో ఏదైనా చేసేస్తాడు మగవాడు, అయితే ఆడపిల్ల బలాన్ని అదుపులోకి లాక్కుని పడగొట్టగల బలం వుండితీరాలి అతగాడికికూడా. లేకపోతే కాళ్ళురెండూ పట్టుకుని బజార్లోకి విసిరిపారెయ్యగలదాపిల్ల! 'తల్లిమనసులో' హీరో శివాజీ గనుక తనకి బలం ఎంతున్నా [illegible]ంచుకోవడం [illegible]సే విజయకి!



మేకపిల్లల్నో కుక్కపిల్లల్నో పుస్తకాలదొంతర్లనో మోస్తూనే వుంటారు సవయస్సులోకి వచ్చిన పిల్లలు. [illegible] సహజంగా [illegible] చెందిన రిహార్సిల్స్. [illegible] పైకెత్తి [illegible] [illegible] వగైరా చేష్టల్ని లోలోపలనుంచి [illegible] మార్కెట్‌లోకి వచ్చాక యిలాటి [illegible] సహజంగానే తగ్గిపో[illegible] యిప్పుడు! బాలయ్య సమర్పించే 'యీనాటి యీబంధ మేనాటిదో' లో జయ[illegible]

పాఠకులకు : పాఠకుల్ని ఉర్రూతలూగించిన 'కాగడాశర్మ జవాబు' రూపంలో (ఫుల్‌స్కేప్ పాకెట్ సైజు) సిద్ధంగా వుంది. అందమైన ఆఫ్‌సెట్ చిత్రాలతో 112 పేజీలతో వెలువడిన యీ ప్రత్యేకానుబంధం వెల 2 రూ. లు. [illegible] కమీషన్ 25%— విడికాపీ కావలసిన పాఠకులు పైకం పంపిస్తే కాపీ పంపగల[illegible]

—పబ్లిషర్, కా[illegible]

నమస్కారం రామారావుగారూ!

నమస్కారం. బాగున్నారా?

బాగున్నాను. చాలారోజులైంది చూసి మిమ్మల్ని. అందునా ఎక్కువభాగం హైదరాబాదులోనే కదా వుంటున్నారు!

అనుకున్న తర్వాతా ఒక ఉద్యమం వంటిది ప్రారంభించాకా తప్పదు గదా మరి!

కర్ణ పూర్తయిందా? ఎప్పుడు రిలీజు?

సంక్రాంతికి చేద్దామనుకుంటున్నాం చెప్పాలి మీబోటివారు చూసి. మాకేమో చాలా సంతృప్తిగా వుంది.

పురాణాల్లో ఎప్పుడు మీరు వీగిపోయారు గనుక. తీసినవన్నీ అమూల్య కళాఖండాలే గదా?

పురాణాల్లో అంటున్నారు ప్రత్యేకించి! ఏమి-మన సోషల్స్ మీకు నచ్చడం లేదా?

నా ఉద్దేశం అదికాదు, పురాణాల్లో ప్రత్యేకంగా ప్రశిద్ధులని మాత్రమే!

థ్యాంక్స్! ఏదో ఆ పేరు తెచ్చుకున్నాం. ప్రజలు ఆదరించారు. ఆ సంతోషమే మరో అడుగు ముందుకు వేసేలా చేస్తోంది.

కర్ణ స్టిల్స్ చూస్తున్నాను. దుర్యోధనుడుగా కృష్ణుడుగా కర్ణుడుగా మీ గెటప్స బ్రహ్మాండంగా వున్నాయి.

అదంతా రసహృదయుల ఆశీర్వాదం. పొగడ్తలు వింటూనే వుంటాం. మీరు కూడా పొగడ్తలే మొదలుపెడితే మరీ బోరుకొడుతుంది లైఫ్!

విమర్శకూడా లేకపోలేదు!

అది చెప్పండి. పొరబాట్లు వుంటాయి! సలహాలు సర్దుకుందుకు పనికొస్తాయి.

గదాదండం భుజానవేసుకొని యుద్ధరంగంలో ఏనుగుమీద మీరు దుర్యోధనుడుగా కనిపిస్తే దుర్యోధనుడు యిలాగే వుండేవాడన్నంత తృప్తి కలిగింది. కాని ఏనుగు మాత్రమే నిద్రపోతోంది! పక్కనున్న అంగరక్షకుడు మరీ బక్కగా అయ్యో పాపం అన్నట్టున్నాడు. ఏమంటారు?

ఆ ఏనుగు జరుగుతున్న మహా సంగ్రామంలో ఎంతగానో అలసిపోయుండచ్చు అనుకోవచ్చుగదా మీరు!

అనుకోమంటే ఎలాగైనా అనుకోగలం. అప్పుడు దుర్యోధనుడుగా మీరుకాక ఏ రాజుబాబో నటిస్తే యుద్ధానికిచెందిన మానసిక కల్లోలంలో అంతగా చిక్కిపోయాడని కూడా అనుకోగలంగా - అనుకోవడమే ప్రధానమైతే!

బాగా చెప్పారు! ఏవో వుంటూంటాయి కొన్ని లోపాలు—భారీ చిత్రాలు తీస్తున్నప్పుడు!

భారీచిత్రం మీరేతియ్యలేదుగా!కురుక్షేత్రం వాళ్ళుకూడా తీస్తున్నారుగా?

ఏమి! వారిచిత్రంలో వుండవాలోపాలు?



ఎంతనమ్మకంలేని మగాడినైనా యింత అర్ధనగ్నంగా వచ్చినప్పుడు తప్పకుండా కొంతైనా నమ్మించగలదు ఆడపిల్ల! నమ్మకాలూ అనుమానాలూ అన్నవి తర్వాత ఆలోచిస్తాడు మగాడు ముందు మత్తులో పడిపోయి మురిపాలు తీర్చేసుకుని! అయినా తొందరపాటు లేకుండా తాపీగా కూర్చున్నాడు రామారావు జయమాలిని సరసన! అంటే యింత అర్ధనగ్నంగా వచ్చికూడా కొంతయినా కవ్వించలేకపోతోందంటే కేరక్టర్ మరీ దారుణమైందిగానే అంచనా వేసుకోవాలి మనం "మంచికి మరోపేరు"లో!

పరకాయ ప్రవేశం

ఆ చిత్రంలో యిలాటి చిన్నచిన్న లోపాలు కనిపించడంలేదు స్టిల్స్ చూసినంతవరకూ!

పెద్దపెద్దలోపాలు కనిపిస్తున్నాయా?

పెద్దలోపం మీరు భారతం తీస్తున్నప్పుడు వారుకూడా అందుకు తలబడడమే!

చెప్పలేకపోయారా - వారికా సంగతి?

చెప్పడానికి సీతారామరాజు అడ్డొచ్చింది. కొత్తగా వచ్చిన కుర్రాడు అనూహ్యంగా తీసిపారేస్తే - చేసిపారేస్తే ఎలా ఏగుండె ధైర్యంతో చెప్పగలం నీది సాహసమని. ఏమో యిదెంత గొప్పగా వుంటుందో అన్న సందేహం సహజం గదా?!

సీతారామరాజు మేము తియ్యలేదు - తీసివుంటే అదే గొప్ప చిత్రమని అనుకోగలిగేవారు కాదేమో?

వారు తీసినంతవరకూ అది ఉజ్వలచిత్రమే గదా?

లోకోభిన్నరుచిః! అది మీ అభిప్రాయం!

మీ అభిప్రాయం?

ఎందుకు అనవసరంగా మమ్మల్ని బురదలోకి లాగుతారు-మీకుమేటరు కావలిస్తే మరేదైనా అడగండి! చెబుతాము!

మీరుతీసిన కర్ణలో మూడు ముఖ్యపాత్రల్ని మీరే నటించడానికి కారణం?

ఆపాత్రల్లో ప్రజలు మమ్మల్నిమాత్రమే అభిమానిస్తారు గనుక!

ఇంకొకళ్ళు నటిస్తే వాళ్ళని అభిమానించరా?

మొదట మీరేగా చెప్పారు - పురాణ పాత్రలకు నాకు నేనే సాటి అని!

చెప్పాను! అలాంటప్పుడు భారతంలోవున్న యీ మూడు పాత్రలూగాక భీష్మ ద్రోణ బాహ్లిక సోమదత్తాది ముఖ్యపాత్రలన్నీ మీరే నటించెయ్యవచ్చుగా?

నటించగలం. ప్రపంచలోనే ఒకప్రత్యేక ప్రశస్తిని సాధించుకోగలం! కానీ ఆ మూడే అతిముఖ్యమైన పాత్రలు గనుక నేను ధరించవలసివచ్చింది!

ఆ మూడే ముఖ్యపాత్ర లంటున్నారు. అర్జునుడు భారతానికి ముఖ్యపాత్రకాదా?

చాలా ముఖ్యపాత్ర. అందుకేగదా మా చిరంజీవిని వేశాం ఆ పాత్రకు?

మీ చిరంజీవి యిప్పుడు మీఅంతవాడు కాదుగదా! కర్ణుణ్ణి ఎదిరించి నిర్జించే అవక్రపరాక్రముడు అంతవాడై వుండాలా వద్దా పాత్రధారణలో!

ఏమి కర్ణుణ్ణి ఎదిరించి నిర్జించడమండీ! నిరాయుధుణ్ణి ఎవరో సలహా చెప్పాడని రథం ఎత్తుకుంటుండగా చంపినవాడు వాడూ ఒక అవక్రపరాక్రముడేనా?

ఆ సందర్భంలో మీరన్న విమర్శకు అవకాశం వుంది. కాని అంతమాత్రాన అర్జునుడు వీరాధివీరుడు కాకపోడుగదా?

కావచ్చు! యింతకూ మీరు అడిగేది ఏమిటి?

మీఅంత స్టేటస్వున్న ఆర్టిస్టు ఓ చిన్న కొత్త కుర్రాడిచేతిలో-మీచిరంజీవేకావచ్చు-చచ్చిపోవడం ఏమంతగా బాగుంటుంది చెప్పండి?

పాత్రనూ కథనూ చక్కగా నిర్వహించుకుపోవడం ప్రధానంగానీ ఆర్టిస్టు ఎవరన్నది అప్రస్తుతం!

మీకు జ్ఞాపకం వుందో లేదోగాని శ్రీకాకుళాంధ్రమహావిష్ణువు చిత్రంలో మీ చేతుల్లో చావడానికి రంగారావు ఒప్పుకోలేదు! నా అంతవాణ్ణి రామారావు చంపలేడు, నేను చావను అని భీష్మించుకుని కూర్చున్నాడప్పుడాయన! దీనికేమంటారు?

కథను కథగా తీసుకుంటే నేనాయన్ను చంపాలి. కాని ఆయన నా చేతుల్లో చావనన్నారు! దానికి నన్నేంచెయ్యమంటారు?

అలాగే బొబ్బిలియుద్ధంలో రంగారాయుడుగా మీరు చచ్చిపోలేదు. ఎవర్నో పట్టుకొచ్చి దుప్పటీ కప్పేసి రంగారాయుడు చచ్చిపోయాడు అని ఏడిపించాడు ప్రొడ్యూసరు! కథను కథగా తీస్తున్నప్పుడు మీరెందుకు చచ్చిపోవడానికి ఒప్పుకోలేదు?!

అదేమో మనకు గుర్తులేదు. నా కర్ణలో మాత్రం నేను అర్జునుడి చేతిలో చచ్చిపోయాను. నమ్మాలి మీరు. అందుకే మమ్మల్ని చంపేంతపాత్రకు మా చిరంజీవిని ఎన్నుకున్నాం!

మరొకరు మీ పాత్రను చంపకూడదన్న భావమేగదా మీది?

(తరువాయి 15వ పేజీలో)

ఎడిటర్స్ మెయిల్

(6 వ పేజీ తరువాయి)

నాగేశ్వరరావు సమక్షంలో తారచేత చెంప దెబ్బతిన్న దర్శకుడు మహాత్ముడు. యామై కరక్ట్?

పేరు ప్రకటించనని ఆ పిల్లతల్లికి ప్రోమిస్ చేశానని రాశానుగా? మళ్ళీ మళ్ళీ విసిగిస్తే ఎలా!

ఆ పిల్ల పేరు సుశీల. ఆ రోజు నేను అక్కడే వున్నాను. ఏమంటారిప్పుడు?

పేర్లు చెప్పననీ అడిగితేకూడా ఒప్పుకోననీ చెప్పానుగా! మీరెందుకున్నారప్పుడక్కడ!!

రమాప్రభమీద మీ అభిప్రాయం?

తెరమీదచూస్తే నవ్వుల్లో ముంచెత్తి రూపంతో కవ్విస్తుంది. పెర్సనల్‌గా చూడలేదుగాని యీ మధ్యనే వెళ్ళాను ఓ పనిమీద ఆయింటికి. అందర్నీ నవ్వించే నానోరుకూడా మూతబడిపోయింది ఆ తీరు చూస్తే! వెళ్ళిన పని మాటల్లో చెప్పేసి, నవ్వుకోవడం నాకు అలవాటు గనుక రోడ్డుమీద కొచ్చి నవ్వుకున్నాను!!

మోహన్‌కుమార్—విజయవాడ

పిసీహెరాల్డ్, వెండితెర కాగడాని మింగేశాయనీ కాగడా ఆపత్రికల ప్రవాహంలో కొట్టుకుపోయిందనీ కొంతమంది ప్రచారం? మీ జవాబు?

పాండవులు కనిపించకపోతే కౌరవులు కూడా అలాగే అనుకున్నారు వాళ్ళపని అయిపోయిందని. బృహన్నల కిరీటిగా మారి ఉత్తర గోగ్రహణంలో శిర స్త్రాణాలు త్రుంచిన తర్వాతగదా అర్థమైంది ఏది ఏమిటన్నది! "జగము లన్నియు వెలిగించు చండకరుడు చిన్న మబ్బులచేత సంఛన్ను డగును!" అన్నీవున్న ఆడదాని అందాల్ని ఎవడు అదుపులో పెట్టగలడు! అలాగే కాగడా కూడా. వస్తే చూడనివాడూ అడగనివాడూ వుంటాడా! మీరే చెప్పండి!!

సోగ్గాడులో జయచిత్ర జయసుధలకు బదులు వాణిశ్రీ మంజుల నటిస్తే ఆచిత్రం జూబిలీ ఆడేదని సెలవిచ్చారు ఆంధ్రపత్రిక శ్రీనివాస్ అప్పటి రాతల్లో. జయచిత్ర జయసుధలతో జూబ్లీ ఆడిందికదా ఆ చిత్రం?!

సోగ్గాడు జూబిలీ పోస్టరు వేసుకోండి అని ప్రెస్‌షో చూసిన రోజునేచెప్పాను నేను శ్రీరామానాయుడికి. తర్వాత ఎందుకు కోపం వచ్చిందో వచ్చింది ఆయనకు నామీద—బహుశా సెక్రటరీ బాగుండలేదని రాసినందుకు కావచ్చు! శ్రీనివాస్‌తోనే అన్నారాయన ఆ తర్వాత 'శర్మ కరక్టు మనిషి' కాదని!! శ్రీనివాస్ దగ్గరున్న చెమకులు మనకి చేతకావు. అల్లుడే మేనల్లుడు రిలీజయిప్పుడు ఆచిత్రంలో కృష్ణ బదులు నాగేశ్వరరావు నటించివుంటే హిట్ అయేది అని రాశాడు. కృష్ణకు కోపం వచ్చింది. నేను పుల్లయ్యగార్నీ శ్రీనివాస్‌నూ తెగ తిట్టాను. యిప్పుడు శ్రీనివాస్ కృష్ణను ఆకాశానికెత్తేస్తున్నాడు! అంతాగమ్మత్తు! ఏదిఏమిటన్నది అర్థంకావడం లేదు: సారీ! శ్రీనివాస్ గురించి జవాబులు దొరకవు నాకు!!

కె. మూర్తి—రాజమండ్రి

సొంత పెళ్ళంతో సుఖానికీ వ్యభిచారితో సుఖానికీ సినీతారతో సుఖానికీతేడా ఏమిటి?

గత్యంతరం లేనప్పుడు ఆపద గడుపుకోవడంలాటిది మొదటిది. మనసు వద్దంటుంటే ఒళ్ళు పరుగెత్తించే మదానికి చెందిన మత్తు రెండోది. ఒక పెద్ద ఘనకార్యం సాధించాం మనకి మించిన వాళ్ళు లేరన్న భరోసాను సృష్టించేది మూడోది. రెండు రౌండ్లు కొట్టి దీపాలార్పేసి దగ్గరకు లాక్కున్నప్పుడు నిజానికి ఏఆడదైనా ఒకటే, ఆదృష్టితో చూస్తే— అసలన్నదంటూ ఒకటేడిస్తే!!

ఇప్పుడొచ్చిన తారలందరి కంటె జమున అందగత్తె. ఎందుకు పిక్చర్లు తగ్గుతున్నట్లు?

అందానికి తగ్గంత వెల యివ్వగల గాలిగా! అడగడానికి ఎవడేనా రావాలే గాని ఎప్పుడు చెట్టెక్కి కూర్చుందామా అన్నతత్వం ఆమెది!!

ఎంతమంది సినీ తారలొచ్చినా నాకు రాజసులోచన మీద ధ్యాసపోదు. కారణం?

విగ్రహాన్ని పొదుపుగా వాడుకుని పదికాలాలు అదేస్థితిలో కాపాడుకుంటోంది గనుక!

సోగ్గాడుతో అంతెత్తుకు పెరిగిన అంతంత ఎత్తుల సువిశాలసుందరి మంజుభార్గవికి అంతగా డిమాండ్ వున్నట్టు కనబడ్డం లేదు! కారణం?

ఎత్తులందరికీ వుంటాయి, కొందరికి మరింత ఎత్తుగా వుండచ్చు, ఎత్తులుండగానే సరికాదు సినిమాల్లో. వాటికో టేలంటూ దానికోఅదృష్టమూ కూడా జతపడాలి!

మంజుభార్గవి హీరోయిన్‌గా మీరు హీరోగా నటిస్తే చూడాలని వుంది శర్మగారూ?

ఎప్పుడైనా శ్రీ రామానాయుడే కట్టుకోవాలి ఆ పుణ్యం. పిసరంత మనిషి నాగేష్‌కు డైరెక్షన్ అప్పగించలేదూ! నాకూ నాగేష్‌కూమంజుభార్గవి ఓ లెక్క కాదు. ఎంత రేసుగుర్రమయినా చిన్న జాకీగాడికి లోకువే!

గత కాగడాలో జమున కాంపిటీషన్ కథ చదివాను, అంత ఎక్స్‌పీరియన్స్‌వున్న తార ఎందుకు అనవసరంగా వచ్చిన చిత్రాలను పోగొట్టుకుంటుంది?

అందగత్తెలకూ, ఆరితేరినవాళ్ళకూ ఆమాత్రం బెట్టుసరి సహజం. బెట్టుసరిలో ఎంత అందం వుంటుందో! అదెందరికి తెలుసు మన నిర్మాతల్లో! వస్తావా అంటే "ఒకే" అనేదానితో అంతటితోనే తీరిపోతుందా మోజు. అడిగించుకుని అడిగించుకుని త్రిప్పిత్రిప్పి ఎప్పటికో ఒప్పుకుని అప్పుడు కూడా కొన్నాళ్ళు టిఫిన్‌మాత్రమేపెట్టి, హఠాత్తుగా ఒకరోజున విస్తరి పరిచేస్తేవుండే సంతృప్తి ఎందరికి తెలుసు! రీళ్లు చుట్టడం ఆర్టుకాదు. టేలంటును పట్టుకోవడం ఆర్టు. జమున తప్పులేదు యీ లెక్కన చూస్తే!!



ఎడిటర్కు మెయిల్

నాకు మంజుభార్గవిని పెళ్ళాడాలని వుంది మీ సలహా?

నిక్షేపంలా ఆడండి. యీ మధ్య ఓ పెద్దమనిషి పిచ్చాడైపోయి పామ్ గ్రోవ్‌లోతెగ మందు కొట్టేస్తుంటే చూడలేక అర్ధరాత్రివేళ అర్జంటుగా పరుగెత్తుకుని రమ్మని నాకు ఫోన్ చేసాడో మిత్రుడు. రాత్రిపూట నాకుండే హడావిడిలో నీ దగ్గరకు పరుగెత్తుకు రావడానికి నాకు సాగదని చెప్పేస్తూ ఆపిచ్చి కుదరడానికో చిట్కా చెప్పాను ఫోన్‌లో. తెల్లవారుజామున ఆపిచ్చాణ్ణి నిద్రలేపి ఓ పెద్దగ్లాసుడు ఆముదం పోసేసాడు కడుపులో మందనుకొని ఒక్క గల్ఫ్ కొట్టేశాడా పెద్దమనిషి. ఆ తర్వాత కోరికన్నది పుడితేకదా పిచ్చన్నది వుంటుంది? మూడో రోజు మరో హంగు భార్గవితో గడిపేసి మంజుభార్గవిని మరిచిపోయాడు. ఒక చోట మోసపోతే మరోచోట ఆ ప్రేమ కాస్తా దులిపేస్తే ఏదీ వుండదు. ఇన్నిటికి సిద్ధపడి అప్లికేషన్ పెట్టండి. ఆ తర్వాత మీ ఖర్మ!!

అక్కినేనితో పరకాయ ప్రవేశం చదివాను. అంతరాంతరాల్లో వుండే ఆర్టిస్టుల అసలు బుద్ధుల్ని బయటకు లాగడంకోసం గొప్ప శీర్షిక కనిపెట్టారు! కృష్ణ దేవదాసుమీద నాగేశ్వరరావుకున్న అక్కస్సునుకక్కించ డముకోసం ఎంత వాగించారు ఆయనచేత! అలాగే అక్కినేని దేవదాసుగా అంత ప్రఖ్యాతి సాధించుకున్న తర్వాత ఆచిత్రం తియ్యడంలో కృష్ణ ఉద్దేశమేమిటన్నది కూడా మాకు అవసరం. కృష్ణతో పరకాయ ప్రవేశం చెయ్యడం కష్టమా మీకు?

పరకాయప్రవేశం అన్నది 'డిప్లమేట్స్' తో చెయ్యాలేగానివున్నదున్నట్టువచ్చిగా చెప్పేసేవాళ్ళతోటీ నిజంకక్కేసేవాళ్ళ తోటీ చెయ్యకూడదు. 'ఎందుకు దేవ దాసు తీశావు' అని కృష్ణనడిగితే "బుద్ధి తక్కువల్ల" అని ఒప్పేసుకున్నాడనుకోండి-అప్పుడుమనం ఏమైపోతాం? యింకేమి అడగ్గలం! ఆ మధ్య ఒక రోజున కృష్ణ నటించిన రెండుచిత్రాలు విడుదలైనాయి. ఏది బాగా పోతుంది అన్నానునేను కృష్ణని. రెండూఫ్లాపులే అన్నాడు నవ్వేస్తూ. అదే నాగేశ్వర్రావు నడిగితే అది ముప్ఫయ్‌లక్షలూ యిది నలభై లక్షలూ వసూలు చేస్తాయంటాడు!!

మునవంటి అందగత్తెనూ ఉేలంటున్న ...ిస్టునూ కాదనుకుని రామారావూ నాగేశ్వ ...రావూ కొత్తపిల్లలతోనే ఎక్కువగా నటి ...ంచడానికి కారణం? నిజానికి యీకొత్త ...పిల్లలెవరిలోనూ యీ రోజుకికూడా జమున ...కనిపిస్తున్న యూత్ కనిపించడంలేదు. ...మంటారు?

పెళ్ళాం కుర్రపిల్లయినప్పుడు ప్రౌఢలు కావాలని కోరుకుంటాడు మగవాడు. పెళ్ళాం వయస్సు మీరిపోయినదైతే కుర్రపిల్ల కావాలనుకుంటాడు, వెరైటీ అంటే అర్ధం అదే! మగవాడెప్పుడూ వెరైటీ కోరుకుంటాడు. రోజూ వంకాయకూరతోనే తినలేడు. ఈ వెరైటీ లైఫ్ ఆడదానికి సాధ్యంకాదు. భానుమతి, అంజలి, సావిత్రి, జమున, కృష్ణకుమారి అందరితోనూ 'నటించే' శారు హీరోలు. ఇప్పుడు వెరైటీ కావాలి! వయసు మీరినవారు కుర్రపిల్లలతో రొమేన్స్‌చేస్తే అతగాడివయస్సు 'యౌవనం'లో పడుతుంది. ఆకుర్ర పిల్లలు రెండేళ్ళకే పీక్కుపోతారు కుళ్ళిపోయిన బెండకాయల్లా. కోరికేకాదు-వెరైటీయే కాదు - ఆరోగ్యశాస్త్రాలు కూడా వున్నాయిందులో. జమున అందాలు యిప్పటికీ యింతపొంకంగా నిలబడ్డానికి కారణం 'కుర్రపిల్ల' 'కొత్త పిల్ల' చేష్టలకి ఏనాడూ దిగజారకపోవడమే!



కొంతమంది కుర్రాళ్ళకు తొందరెక్కువ. పైనుంచి క్రిందకు రావడం మామూలుగా సహజం. 'యౌవనం మురిపించింది' లో శివకుమార్ మయూరితో క్రిందినుంచి పైకి ప్రారంభిస్తున్నట్లుగా కనిపిస్తోంది ఆ తొందర చూస్తే. ఈ తొందరపాటును తొలిసారి క్షమించవచ్చేగాని ఆడది యింకోసారీ యింకోసారీ క్షమించదు. "చీరవిప్పినంతసేపు లేదు వెధవగోడవా నువ్వూ" అని చీదరించుకోవచ్చుకూడా!!

కె. ఎస్. రావు-రాజోలు

మీ మంజులచేత కొన్నాళ్ళు జవాబులు యిప్పించకూడదు శర్మగారూ?

ప్రభుత్వం పత్రికను సడన్‌గా మూసేస్తుంది తాతమ్మకల బేన్ చేసినట్టుగా! "వాళ్ళముఖం! సెక్స్‌గురించి అడగడమేమిటి? చేసుకోవాలిగాని" అందో రోజున యిలాటి ప్రశ్నే ఓ రీడరు రాయగా నేనడిగితే! ఈమధ్యనే సైకిల్ తొక్కడం నేర్చుకుంటోంది. ఏమిటీ ఖర్మ అన్నాను. ఏం చేస్తాను- నన్నో మూలా, పత్రికను మరోమూలా పారేసి వేళ్ళు విరిగాయనీ, కాళ్ళుకాలాయనీ మీరు అఘోరిస్తుంటే అంది సూటిగా ఎక్కడెక్కడో చూస్తూ రెచ్చగొడుతూ! నూటికి నూరుపాళ్ళూ నిఖార్సయిన ఎక్స్‌ప్రెషన్స్ రాకూడదు పత్రికల్లో! కాగా మీరడిగింది జరగదు!!

34-26-34 కొలతలున్న ఆడది పెద్ద అందగత్తెట! ఏమిటీ కొలతలు? ఎక్కడివి?

మొదటిది34ఛాతీ. (వక్షోజాలతో కలిపి) 26 అన్నది నడుం. మళ్ళీ 34 వచ్చిందే అది పిరుదులతో కలిపిన కొలత. మా మంజుల కొలత 40 -24 -42. వయస్సు 26. 22దాటేంతవరకూ శ్రద్ధగా చదువుకుంది - 'తప్పే'రగదు. ఆ తర్వాత నెలకు నాలుగువేలు ఒక డిస్తున్నాడు. మనం పోయొస్తున్నాం పిల్చినప్పుడల్లా! ప్రబంధ కన్యలందరూ యిళ్ళల్లో పడుకుంటే బక్కనక్కలన్నీ మిస్ యిండియాలు అయిపోతున్నాయి!

జయసుధలంగాలోకనిపించినంతగ్లామర్‌గా చీరకట్టుకుని ఏడుస్తున్నప్పుడు కనిపించదు. ఎందుచేత?

ఒళ్ళున్నవాళ్ళకిలంగాలుపరమప్రశస్తం. అస్తమానూ నవ్వేముఖం గలవాళ్ళకి ఏడుపు పడదు! అనారోగ్యంకూడా! ఒళ్లుందిగనుక లంగాలోనే కనిపిస్తుంది జయసుధ కాసుల బంగారంలా! ఈ మధ్య తెగ ఏడిపిస్తున్నారు కొందరామెచేత! ఆమెకాక మరొకరు ఏడిస్తే ఆ చిత్రాలు మరింత హిట్ అయివుండేవి!

సోగ్గాడులో వర్షంలో తడిపిన జయసుధను మరచిపోలేకపోతున్నాను. మీ సలహా?

రోజూ రెండు చొప్పున (రాత్రి భోజనము చేసిన ఒకగంట తర్వాత) కంటిన్యూగా ఓ పదిహేను రోజులువాడండి ఫర్గోలాక్స్ టాబ్లెట్లు! జయసుధగ్లామర్ నూటికి తొంభై పాళ్ళ చచ్చిపోతుంది!!

అక్కినేని లేని 'అన్నపూర్ణ'

అన్నపూర్ణా సంస్థ నిర్మించే రజతోత్సవ చిత్రంలో అక్కినేని నటించడంలేదు! ఈ వార్త విన్న వెంటనే ప్రతితెలుగుహృదయంలోనూ చెయ్యిపెట్టికెలికి నట్టవుతుంది. దీనిక్కారణం అన్నపూర్ణా సంస్థ స్థాపించిన దగ్గరనుండీ ప్రజల హృదయాల్లో అక్కినేని స్థాపించు కున్న స్థానం అటువంటిది. అక్కినేనినాగేశ్వరరావూ 'అన్నపూర్ణ'అధినేతలూ తమసంస్థలో వేరొక నూతన కథానాయకుడికి అవకాశం యివ్వటం అందరూ యెంతో సంతోషించవలసిన విషయం!

అన్నపూర్ణా సంస్థలోనాగేశ్వరరావు నటించవచ్చు లేకపోవచ్చు. దానికి డి. మధుసూదనరావుగారూ తదితరులూ చెబుతున్న కారణాలు నమ్మశక్యం కాకుండావున్నాయి. పద్నాలుగు విజయవంతమైన చిత్రాలను తీసిన అన్నపూర్ణా సంస్థ నాగేశ్వరరావును భరించి చిత్రం తీసే స్థితిలో నేడు లేదు!! నమ్మమంటారు ప్రజల్ని!! అన్నీ విజయవంతమైన చిత్రాలను తీసినఅన్నపూర్ణా సంస్థ తమ15వ చిత్రానికి అక్కినేనిని భరించలేనప్పుడు, రేపు ఒక 'లోబడ్జెట్' చిత్రం తీసి77వసంవత్సరంలో అక్కినేనిని భరించి భారీ చిత్రం తియ్యగలరా?!

లోగడ 'కాగడా'లో ప్రచురించబడిన'అన్నపూర్ణా సంస్థ'అక్కినేనిదేనా అన్నసమీక్ష గురించి నేడు ఆలోచించిప్పుడు దీనివెనుక యెంతటి గందరగోళంవుందో తెలియకపోదు. తమ 15వ చిత్రానికి తాతినేని రామారావు దర్శకుడనీ,అక్కినేని కథానాయకుడనీ ప్రకటనలు యిచ్చిన రోజున డి. మధుసూదనరావుగారికీ తదితరులకూ తెలియదా అక్కినేనిని భరించి చిత్రం తియ్యలేమన్న సంగతి?!!

అన్నపూర్ణా అధినేతలు ఒక'లోబడ్జెట్' చిత్రం తియ్యడానికి యింత కాలంఆగనక్కర్లేదే?హాస్యాస్పదం!!

"అరుణజ్యోతి"—రాజమండ్రి

ఎడిటర్స్ మెయిల్

పేరూరు సుబ్రహ్మణ్యం-అనంతపూర్

రాజసులోచన ఏమైపోయినట్టు? పాత ...లు చూసుకుంటూ తృప్తిపడవల సిందేనా?

"ప్రాతవడియును జాబిల్లి పసచెడియెనె ప్రాతవడియును బంగారు వన్నెచెడునె ప్రాతకొత్త లేమిటికి సువస్తువులకు" అన్నట్టు పాతపొంకాల్ని మరింతపది లంగా పొందికగాపెంచుకుంటూ తన ఎత్తుల్ని చూసిన ప్రతికొత్తపిల్లా కళ్ళ నీళ్ళు పెట్టుకునేలా తెగ వెలిగిపోతోం దిప్పటికీ! మెత్తబడిపోయిన రసాల కలవాటుపడ్డ నిర్మాతలకు బంగినిపిల్లి బరువైపోవడం సహజం!



బాపు కళాత్మక హృదయంలోంచి విశృంఖలంగా విరుచుకుపడ్డ గంగా భవానిగా (సీతాకళ్యాణంలో) ప్రేక్షకుల గుండెల్లో నిలబడిపోయిన సరికొత్త పొగసుల సుందరాంగి కుమారి వాణి "ఆడదానికి ఏది ఎక్కడఎలా ఎంతెంత వుంటే అందమో ఆ ఎస్సెట్సు అన్నీ వున్నాయినీకు, గంగలాగే విరుచుకు పడు పారిశ్రామికుల మీద" అన్నాడు కాగడాశర్మ ఆశీర్వదిస్తూ. ఈ స్టిల్ కాగడాశర్మ చేతిలో చూసి "ఎవరీమె ఒకసారి పంపించండి ఆఫీసుకు" అన్నారు దర్శకులు విశ్వనాథ్ ఆమెకు మరో పెద్ద అవకాశ మిచ్చేస్తున్నట్టుగా. ఏ చిత్రంలో ఎంత ప్రతిభ నిరూపించు కున్నా, పరిశ్రమ కొందర్ని అంత అర్జంటుగా గుర్తించదు.ఎప్పుడోఎందు లోనో ఆకాశమంతెత్తుఎదిగి కూర్చుంటే అప్పుడు పరుగెడతారుపదిమందీ. పైగా ఆర్టిసు సహకరించడం లేదంటారు—తామేదో ఆమె బిగినింగ్ డేస్‌లో గొప్పగా సహకరించేసినట్టుగా!కుమారి వాణికి ప్రస్తుతం చిత్రాలులేక పోలేదు. కాని ఏ తమిళంలోనో మళయాళం లోనో స్థిరపడ్డాక మాత్రమే గుర్తిస్తారు మనవాళ్ళు!

రాజశ్రీ షావుకారుజానకిల్లో ఎవర్ని లైక్ చేస్తారు మీరు?

షావుకారు జానకిని. వెళ్ళగానే మనసు విప్పి కల్మషంలేని హృదయంపరిచి గుండెల్లోంచి మాట్లాడుతుంది. రాజశ్రీ వాళ్ళమ్మ మనబోటి సామాన్యుల్ని లైక్ చెయ్యడం మానేసిందీమధ్య; తనైనా మనసిచ్చి మాట్లాడమప్పుగా అన్న సందే హము రాజశ్రీమీదకూడా కలుగు తోంది. కాని ఏం చేస్తుంది పాపం- మనసిచ్చి మాట్లాడుతున్నట్టుగానే కని పిస్తుంది. కాని మంచి'నటి' అనిపిస్తుంది ఇంటికొచ్చి ఆలోచించుకుంటే!

శ్రీరామ్మూర్తి-రాజమండ్రి

నూటికి యాభై చిత్రాలు రాజమండ్రీప్రాంతా ల్లోనే తియ్యబడుతున్నాయి. హైదరాబాదూ విజయవాడా అంటూ గుడ్డిగా పోకపోతే హాయిగా రాజమండ్రి ప్రాంతాల్లోనే స్టూడి యోలు కట్టుకోకూడదు?

రాజమండ్రీలో కట్టుకుంటే నిజానికి అన్నివిశాలా, మెరుగు. కాని మినిస్టర్లకి దగ్గరగా వుండాలంటే హైదరాబాదు లోనే కట్టుకోవాలి. ఏది యింపార్టెంటో మీరే ఆలోచించండి!

ఎప్పటికైనా తెలుగుఫిలింపరిశ్రమ పూర్తిగా హైదరాబాదుకు మారుతుందంటారా?

మారకపోతే మిగిలిందిలేదు. తెలుగు ప్రభుత్వం మద్రాసులోనే స్థిరపడు తుంది! ఒకర్ని విడిచి ఒకళ్ళుండలేం మేము!

కాగడా సైజులోకిమడిస్తే కాగడాకురెట్టింపు పేజీలువుండే పత్రికలు 60పైసలకీ 75పైస లకీ యిచ్చేస్తుంటే మీరేమో రూపాయికి తగ్గనంటున్నారు. ధర్మమా యిది?

ప్రభుత్వాధినేతల్లో ఏప్రముఖుడైనా నాకు వెనక దన్నుగా వుండి, ఏస్టేట్‌బేంక్ లోనో మరోబేంక్‌లోనో ఓయాభై వేలో లక్షో అప్పుయిప్పిస్తే అది అయి పోయేంతవరకూ నేనూ పావలాకే యిస్తాను పత్రికను. ఆసపోర్టు కాస్త క్రియేట్‌చేస్తే కృతజ్ఞుణ్ణి. ప్రయత్నిం చండి!!

యస్. రామకృష్ణ - భీమవరం

ముద్దబంతిపువ్వు పోయింది. పాడవోయి భారతీయుడా పోయింది. తూర్పు పడమరా కూడా అంతే; ఏమిటి దాసరి భవిష్యత్తు?

ఓమనిషి తిరిగిచూడో, పారిపోకు నరు డాయో హిట్‌అయితే మళ్ళీ మామూలే కధ. ఆంధ్రప్రజలు క్షణికోద్రేకులు. వైఫల్యు తగులబెట్టనూగలరు. దండలేసి గౌరవించనూగలరు!!

నా దృష్టిలో 'అంకూర్' పరమ చెత్త. అర్ధంపర్ధం సహజత్వంలేని కధ. దానితో పోలిస్తే 'స్వర్గం నరకం' గొప్పచిత్రం. సహజాతిసహజంగా సాగిపోయింది కధ. శ్యామ్‌బెనిగల్‌ని గౌరవించగల మనం దాసరిలాటి దర్శకుల్ని తీసిపారేస్తున్నాం.



విజయనిర్మల విజయపతాకాన్ని ఎగరేసింది మరోసారి "దేవుడే గెలిచాడు"తో. అను కున్న కధలో ఆశించిన రిజల్టు వచ్చేంతవరకూ తృప్తిగా నిద్రపోదామె. ప్రతి స్వల్ప విషయాన్నికూడా చాలా ముఖ్యమైనదిగా భావించి, ఆవిధంగా తీర్చిదిద్దుకోగల కళా హృదయంగల దర్శకుల్లో విజయనిర్మలది ఎప్పుడూ అగ్రస్థానమే. "దేవుడేగెలిచాడు" చిత్రంలో కృష్ణతో ఒక దృశ్యం; అన్ని కేంద్రాలలోనూ విజయఢంకా మ్రోగిస్తోంది!

ఏమిటీచిత్రం! అసలు మనకి ఓటేస్తుంటూ ఏడిచిందా?

అబ్బ! స్ట్రాంగ్ యిందన్నమాట శ్యామ్ బెనిగల్ మీదకూడా ప్రిజుడిస్! అయినట్టే యింక!!

తడిబట్టల్లోవున్నపిల్లతో శృంగారానికీ పొడి బట్టల్లోవున్నపిల్లతో శృంగారానికీ తేడా ఏమిటి?

తేడా అక్కడుండదు. చూసే మీదృష్టి లో లేదే మీ శక్తిలో వుంటుందిఏదైనా! ఇద్దరూ తడిసినప్పటికీ కౌగిలింతలో అగ్ని పుడుతుంది అసలంటూ మీకు వుండవలసింది సర్వంగావుంటే. ఆను దము తాగినంత నీరసంగా పకుండే ఆత్మాన్నివ్యాధిగ్రస్తుడికి తడిబట్టల్లో పొంగులు లేవగొట్టవు సరిగదా చిరాకు పుట్టిస్తాయి!!

భానుమతి జయమాలినీ ఒకేసారి మీరు కావాలని మీదగ్గరకొస్తే ఎవర్ని కోరుకుం టారు మీరు?

అనకూడదు- ఆమెకు కోపంరావచ్చు - కాని ఓటేస్తున్న వాడెవడైనా సైజెంత అన్నది లేకుండా రాకుండా చచ్చినట్టు భానుమతినే కోరుకుంటాడు. ఈత వచ్చిన మొనగాడు మహానదిని కాదను కుని సైదుకాలవలోకి దూకడు! సింహం ఏనుగుకంటె చిన్నదైనా ఏనుగు కుంభ స్థలాన్నే ఆశిస్తుందిగాని కుందేళ్ళవెనుక పరుగెత్తదుగదా!!

ఈమధ్య వాణిశ్రీ పాత్రల్లో పాత్రకాకుండా పాత్రకు వుండరాని అహం కనిపిస్తోంది. కారణం?

సర్వసహజం! అందరికంటె ఎక్కువ డబ్బు తీసుకుంటున్నతారా!!

వాణిశ్రీ ఎవర్నో ప్రేమించిందనీ అయినా వాళ్లు ఆపెళ్ళికి ఆమోదించలేదనీ కనుక ఆమె మందుకీ మార్ఫియాలకూ అలవాటు పడిపోయిందనీ రాశాయి ఆమధ్య కొన్ని పత్రికలు - కాగడాతో సహా; ఇప్పుడెలా వున్నట్టు?

వాళ్ళబావ రాజుగారు కనిపించినా చూడ నట్టు ముఖం అటు తిప్పుకుంటున్నా రిప్పుడు; వాళ్ళగొడవలన్నీ అబద్ధం! వాళ్ళందరూ పూర్వంలాకలిసి హాయిగా కనిపిస్తుంటే ఎలా కాదనగలం!!

యస్. యిరన్న-ఆదోని

ఇకముందు కాగడా నెలతప్పిన ఆడదానిలా కాకుండా రెగ్యులర్‌గా వస్తుందని ఆశించ వచ్చా?

బహిష్టయిన ఆరోరోజునాటి ఆడదానిలా మీరు ఎలా కోరుకుంటే అలా అంత్య విజృంభణతో వస్తుంది. ఇక ఓపికన్నది చూపించవలసింది మీరే!

ఎడిటర్స్ మెయిల్

వి. వీరభద్రరావు-కర్నూలు

ఎన్. టి. రామారావూ నాగేశ్వర్రావూ శోభన్‌బాబు కృష్ణలను కొట్టేసినట్టే అంటున్నారు వాళ్ళ అభిమానులు. మీకామెంట్?

వరదవచ్చినప్పుడు తుంగ ఒంగుతుంది కొస్త. చివరికి తుంగే నిలబడుతుంది. వరద వెళ్ళిపోతుంది! కొన్ని కొన్ని పాత్రలకు ఎన్. టి. ఆర్.నీ ఎ. ఎన్. ఆర్.నీ ఎప్పటికీ ఎవరూ కొట్టలేరు. అదికూడా నిజం!!

సినిమాచూస్తుంటే నా ప్రక్కసీట్లో నాకో అమ్మాయి తటస్థపడింది. అమ్మాయిఅంటే అమ్మాయికాదు - నాకు రెట్టింపువయస్సు. అది సోగ్గాడు చిత్రం. జయసుధ వర్షంలో తడుస్తోంది. శోభన్‌బాబు పక్కనున్నాడు. నా ప్రక్కన కూర్చున్నావిడ మెల్లిగా తన చెయ్యి నాచెయ్యికి ఆనుకుంది. తర్వాత నా చేతిమీద చెయ్యేసింది. మెల్లిగా నొక్కింది. నేను వూరుకున్నాను. తర్వాత ఆ చెయ్యి ఎక్కడికోపోయింది, పోదాం రమ్మంది చీకట్లోనే సంజ్ఞగా. ఇంటికి తీసుకుపోయింది. పెద్దయిల్లు. భర్త రుద్రాక్షమాల వేసుకుని ఏదో చదువుకుంటున్నాడు. నేనెవరినన్నది అడగలేదామె. తర్వాత సొంతకార్లో స్వయంగా డ్రాప్‌చేసిందినన్ను! ఏమిటిది? నమ్మతారా మీరు?

తప్పకుండా నమ్ముతాను. తెలియని వాళ్ళకు తెలియదుగాని సినిమాల్లో తరచుగా జరుగుతూ వుంటాయి యిలాటి సంఘటనలు. నేనోరోజున ఓమిత్రుడితో మద్రాసులోని కేసినో థియేటరుకు వెళ్ళాను. బుకింగ్ యింకా తెరవలేదు. ఓముప్ఫయియేళ్ళ ప్రౌఢవయస్సు కులికే ఓ నాజూకుసుందరీ పెద్దహోదాలో వున్నట్టు కనిపించే 'మొగుడూ'వచ్చారు అదే సమయానికి. నన్నాప్రౌఢ రెండు మూడుసార్లు కళ్ళల్లోకి చూసింది. 'మొగుడ'నుకున్నవాడికేదో చెప్పింది. 'టైమెంత' అన్నాడు అతగాడు నా దగ్గరకొచ్చి తన వాచీ ఆగిపోయిందన్నట్లు చూసుకుంటూ. టైమ్‌చెప్పాను. సినిమా బిగిన్ అయింది. వాళ్లు నా వెనుక వరసలో మా వెనకాలే కూర్చున్నారు. ఏదో వంకపెట్టుకుని అతడు మూడుసార్లుపలకరించాడునన్ను. ఇంట్రవెల్‌లో చెప్పాడు తను ఆమె మొగుణ్ణి కాదనీ నాలాటికుర్రాడికోసం వచ్చిందనీ. ఆశ్చర్యపోయాను. నమ్మలేదు. మళ్ళీ సినిమా బిగిన్ అయిన తర్వాత నన్ను ఆమెకీ తనకీ మధ్య కూర్చోబెట్టాడు తీసుకెళ్ళి. అతడు చెప్పింది నిజం. అయిదు నిమిషాలు ఒకళ్ళనొకళ్ళం అర్థంచేసుకున్నతర్వాత ఆవిడ నన్ను తీసుకుపోయింది. మీరు చెప్పినట్టే పెద్ద యిల్లు! ఎన్నో గదులు! ఆల్సేషన్ కుక్కలు! ఆడంబరమైన పడగ్గది! తొలిఘట్టం అయిపోయాక మందు కావాలి అన్నాను, గాడ్రేజ్ బీరువా తెరిచి మహదానందంతో తను గ్లాసులో సగం పోసేసుకుని నాకు 'కొత్త' అనుకుని కొంచెంపోసింది. పొద్దున్న వేన్నీళ్ళు, స్నానం, టిఫినూ అన్నీ ఏర్పాటుచేసి కార్లో దింపేసింది నా రూములోకొచ్చి మరోసారి ఏదేదో చేసేసి! నాలుగు రోజుల తర్వాత వుండలేక నేను ఫోన్ కొట్టాను. 'ఆయన వూళ్ళో వున్నారు - నేనే వస్తానుగా' అంది! అదీ కథ. సినిమాలేం చాలతాయి నేటి సొసైటీముందు!

సి. యస్. భూషణం-తాటిపాక

అమెరికాఅమ్మాయి చూశాను. నాకు అమెరికా అమ్మాయీ నచ్చలేదు (పెర్సనాలిటీ) దీపా నచ్చలేదు. ఏముందట దీపలో దుక్కిపాటిగారుకూడా బుక్‌చేశారు?

ఒక్కొక్క పిల్లలో ఏమీ లేకపోయినా ఎక్కడో అదరగొట్టేస్తుంది కొందర్ని. బాగుందంటే బాగుందని ప్రచారంచేసే వాళ్లు కారణం అలాటివాళ్ళ అభివృద్ధికి! ప్రచారంలో పడిపోయుంటారు దుక్కిపాటిగారుకూడా; సర్వసాధారణమైన మామూలు పిల్ల!!

అందర్నీ వ్యాఖ్యానం చేస్తారు—విజయనిర్మల్ని ఎప్పుడూ వర్ణించరేం?

ఆసరదా కొందరికే వుంటుంది. అందరికీ వుంటే దీన్ని భూలోకం అని ఎందుకంటాం—స్వర్గమే అవుతుంది గదా?!

జయమాలిని యింక బట్టలిప్పడం అసహ్యకరం. చూడలేక చస్తున్నాం. మరీ మేకక్కాడల్లా తయారయాయి కాళ్లు! సలహా చెబుతారూ?

కాళ్లులావుగావుంటే మీరన్నట్టు నిజంగా అందమే. కాని తొడపల్చన పెద్ద కిక్ అనుభవజ్ఞులకి. వాళ్ళ పెర్సంటేజీ ఎక్కువిప్పుడు ప్రేక్షకుల్లో, పీక్కుపోయిన కాళ్ళకే డిమాండుంటుంది!!



వచ్చిన కొత్తలో ఆరాటం ఆశలూ ఎక్కువగనుక కొంతకొంతగా మెత్తబడ్డా డిమాండ్ పెరిగినకొద్దీ బలాన్ని పుంజుకుని గట్టిపడకపోవు. మరికొంతమంది గోధుమరవ్వ సంచుల్లా పెంచేసుకుంటున్నారీమధ్య! "ఆడవాళ్ళు అపనిందలు"లో విరగ్గాసిన బరువులకు ఒరిగిపోయే గున్నమామిడిలా కనిపిస్తుంది జయమాల!

సమీక్ష

'జయచిత్ర' ప్రతిభకు గీటురాయి 'స్వర్గానికి నిచ్చెనలు'

విపరీతమైన ఆశలతో ఏవేవోకావాలన్న ఆరాటంతో గాలిమేడలు కట్టుకుంటుంది ఓ అమ్మాయి. గొప్ప బంగళా. పెద్దకారు. కావలిసినంత డబ్బు మంచి అందగాడు యివన్నీ ఆమెలక్ష్యాలు. ఓఅబ్బాయి తటస్థపడతాడు ఆజీవితంలో. అతను చెప్పలేదు గాని—ఆమె వూహించుకుంది అతగాడు తానాశించినంత గొప్పవాడని. ఆమెకోరికల్ని సఫలం చెయ్యడం కోసం అతడు చేసిన ఒక తప్పు ఫలితంగా జైలుకుపోతాడు. తను కట్టుకున్నవి పేకమేడలని తేలిపోగా నలుగురూ నవ్వేచోట అంతవరకూచేస్తూన్న ఉద్యోగంకూడా చెయ్యలేక ఒకరోగిష్టిపిల్లకు నర్సుగాకుదురుతుంది. ఆరోగిష్టిపిల్ల తండ్రి లక్షాధికారి. జైలునుంచి విడుదలైన ప్రియుడుకికూడా ఆలక్షాధికారి దగ్గరే ఉద్యోగం యిప్పిస్తుంది నర్సు. రోగిష్టిపిల్ల ఆఅబ్బాయిని ప్రేమిస్తుంది. రోగిష్టిపిల్ల ఆర్నెల్లకంటె బ్రతకదని చెప్పేస్తారు డాక్టర్లు. తనప్రియుణ్ణి రోగిష్టిపిల్ల ప్రేమించింది గనుక తన ప్రియుడితో ఆపిల్లపెళ్ళి జరిపించేస్తే ఆమె చనిపోయిన తర్వాత ఆఆస్థి అంతా తన ప్రియుడిదీ తనదే అవుతుందిగదా అన్న పేరాశను పోతుంది. పెళ్ళయిపోయిన తర్వాత పాపం ఆపిల్ల చావదు. బాగాకోలుకుంటుంది. తన సర్వస్వం అనుకున్నవాడు రోకతెకు భర్తకు తనకేం మిగిలిందని కుమిలిపోయే నర్సు ఆత్మహత్యకు ప్రయత్నిస్తుంది. అంతకు ముందు యీఅమ్మాయినే ప్రేమించి త్యాగం చేసిన మరో ప్రియుడు ఆత్మహత్యా ప్రయత్నం నుంచి ఆమెను కాపాడి తను స్వీకరిస్తాడు.

ఉన్నంతలో సర్దుకుని సుఖపడాలి పేరాశలకు పోకూడదన్నది యీకథలోని నీతి. ఫిల్మాలయ రామచంద్రన్ నిర్మించిన 'స్వర్గానికి నిచ్చెనలు' గాథ ఇది. రామచంద్రనూ దర్శకుడు గోపాలకృష్ణా కూడా విపరీతమైన సదభిరుచుల్ని నిరూపించుకున్నారు యీ చిత్రంలో. జూ॥సముద్రాల మాటలు గొప్పగా పేలాయి.

కథానాయకిగా జయచిత్ర అద్భుతంగా నటించి ఒకనాటి భానుమతిని గుర్తుకు తెచ్చింది. జయచిత్ర సమర్థతను బుజువుచేసుకుందుకు యీపాత్ర అనన్యమైన అవకాశాన్ని యిచ్చింది. రెండో నాయకిగా ప్రభకూడా గొప్పగా పోటీపడింది జయచిత్రతో. రామకృష్ణ అందంగా వున్నాడు. చంద్రమోహన్ వూహించలేనంత వున్నతంగా నటించి జగ్గయ్యగారి పాత్రలు కొన్నిటిని తలపుకు తెస్తాడు. అక్కడక్కడ ప్రేక్షకుల కళ్ళు చెమ్మగిల్లజేసే అతిరసవత్తర ఘట్టాలు ఎన్నో వున్నాయి. కె. వి. చలం కామెడీ బాగుంది. ఆడవాళ్ళకు బాగా నచ్చే చిత్రాల్లో యిది ఒకటి. చక్కని టేస్టుతో అతి చక్కని చిత్రం తీసిన నిర్మాత అభినందనీయుడు.

మాటా-మంతీ

రెండు భారతాలు దేనికి — కృష్ణజవాబు

"ఎన్. టి. ఆర్. కర్ణ తీస్తున్నారు మీరు కురుక్షేత్రం తీస్తున్నారు. ఒకే సారి రెండు భారతాలు దేనికి?" — ప్రశ్నించాడు కాగడాశర్మ కృష్ణను.

"భారతం ఎంతరైనా తియ్యవచ్చు! ఎలాగైనా తియ్యవచ్చు. మా భారతానికి ఒక ప్రత్యేకత వుంది. భారత గాధను గాధగా చెప్పుకుపోతుంటే తార్కికవాదం ఎప్పుడూ లోపిస్తూనే వుంది. ఇది ఏమిటని ప్రశ్నిస్తే భారతంలో ఏదీ నిలబడదు. నవ్వొస్తాయి మరీ కొన్ని ఘట్టాలు. కాని ఆయా ఘట్టాలను తార్కికవాదంతో సహజత్వం పుట్టిపడేలా నడిపించుకోవడం ఎంతైనా అవసరం. యుద్ధానికిముందు తమకేరాజ్యమూ లేదన్న రోజుల్లోనే పాండవులు ద్రుపదరాజుతో బాంధవ్యాన్ని (ద్రౌపదీ వివాహంతో) యదువీరులతో బాంధవ్యాన్ని (సుభద్రా కల్యాణంతో) (విరాటరాజుతో బాంధవ్యాన్ని) (ఉత్తరాభిమన్యుల వివాహంతో) సాధించుకుని బలప్రాభవోపేతులై కూర్చున్నారు అసలు యిది సగం కారణం కురురాజు కక్షకూ, పట్టుదలకూ. శత్రువులు దినదినాభివృద్ధిగా బలోపేతులు కావడం కురురాజేకాదు ఏ సామ్రాజ్యాధినేతా హర్షించడు. ఇటువంటి 'లాజికల్' ట్రీట్‌మెంటు మా కురుక్షేత్రంలో వుంది. ప్రతి ఘట్టాన్నీ ఆ కాలపు పొలిటికల్ స్ట్రాటజీ'ని దృష్టిలో పెట్టుకుని నడిపించాం. ఇది ప్రేక్షకులకు మా 'తర్కశుద్ధి'ని చూపించక మానదు గదా?" అన్నాడు కృష్ణ. అవును మరి! తర్కానికీ లాజిక్కూ నిలబడని కథనంలో పస తక్కువేగదా!

ఎడిటోరియల్

(7 వ పేజీ తరువాయి)

న్నయినా సృష్టించగలరు వాళ్ళు దేశవ్యాప్తంగా. బహుశా ఆభీభత్సాన్ని అన్ని కోణాలనుంచీ అదుపులో పెట్టి పీచమణచడానికే పుట్టివుండచ్చు సంజయ్ గాంధీ యూత్ కాంగ్రెస్! ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే! ఒకఅధర్మాన్ని, కొందరధర్ముల్నీ పరిమార్చడం కోసం ఒక్కొక్కడు పుడుతూ వుంటాడు ధర్మంగానో అధర్మంగానో! కావలసింది మాత్రం దేశభద్రత, జాతి సుఖతరజీవితం.

సి. పి. ఐ. వాళ్ళ గొంతుక్కి అడ్డం పడింది సంజయ్ గాంధీ విసిరిన వెలక్కాయ. ఏనుగైతే మింగి జీర్ణించుకోగలదు. గుల్ల బయటకు వదిలేయనూ గలదు. ఈ కమ్యూనిష్టుపార్టీ ఏనుగా లేక ఎండ్రిన్ తిన్న ఎలకా అన్నది చూస్తాం త్వరలోనే! మొత్తంమీద ప్రతి పక్షాల్ని చిత్తుచేసిన శ్రీమతి ఇందిరా గాంధీ, సంజయ్‌గాంధీలు యిప్పుడు కమ్యూనిష్టులనుకూడా నీకూ బెబ్బెబ్బే నీ అబ్బకూ బెబ్బె బ్బే అంటున్నారు! బ్రేవో!!

స్పెషల్ న్యూస్

(9-వ పేజీ తరువాయి)

ఇట్లు....నిర్మాతల సంఘం

తారల సంఘం

చిన్న తారల సంఘం

....ఇంకా ఇంకా........

(గమనిక : పై 'వినతి' పత్రాన్ని చిన్న తారల సంఘం తృణీకరించిందిగనుక ఆ సంఘంపేరును ప్రభుత్వం ఒదిలేసి తక్కిన సంఘాలనే కన్సిడర్ చెయ్యాలి)

పరకాయ ప్రవేశం

(10 వ పేజీ తరువాయి)

కాని ఆ భావంతో మా చిరంజీవిని వెయ్యలేదు. కర్ణార్జునులుఅన్నదమ్ములు. పోలికలు వుండడం సహజం. కనుకనే మా చిరంజీవిని వేశాను!

అంతవరకూ ఒప్పుకుంటాను. కాని కురుక్షేత్రంలో....

ఏమండి! కురుక్షేత్రం కురుక్షేత్రం అంటారు. నేనూ చూశాను ఒక స్టిల్! చూస్తే మీరూ నవ్వుతారు! భీష్ముడు విశృంఖలంగా విజృంభించి, చించి చెండాడిపారేస్తుంటే కృష్ణుడు విలయాంభోదములీల గర్జించి చక్రం తీసుకుని ధరణికి లంఘిస్తాడుగదా! చక్రం వదలడానికి ఆ వీరవ్యాఘ్రకిరాతుడు ఎంత దూరంలో వుండాలండీ! వెట్టిచాకిరీ చేసేవాడిలాకృష్ణార్జునులసమీపానికొచ్చి చేతులు మోకరిల్లి రక్షించమన్నట్టు నిలబడ్డాడటండి! యీ లోపాలు మీకు కనిపించవు! కారణం అది మా అదృష్టం. ప్రముఖుల్నేకదా విమర్శించ గలరు మీరు?!

ఒప్పుకుంటున్నాను. ఆస్టిల్ నేనూచూశాను. మీరు చెప్పిన హాశ్యాస్పద విషయం అందులో లేకపోలేదు!

మరి ఏమి మీరు వార్ని పొగిడేది!

వార్ని పొగడ్డానికి నేను మీదగ్గరకురాలేదు.

మరి ఎందుకొచ్చినట్టు?

మీ కర్ణను గురించి సమగ్రంగా తెలుసుకుందుకు.

మా కర్ణ బ్రహ్మాండంగా వచ్చింది.

బాగుంది. ప్రజలు మెచ్చుకుంటారు, ప్రజలుమెచ్చిందే ఉత్తమచిత్రమౌతుందా?

మరికాక!

అప్పుడు మీ తోడుదొంగలు పిచ్చిపుల్లయ్య ఏకవీర ఉత్తమ చిత్రాలు కావా?



పిట పిటలాడే పొంగులు కులికేపిల్ల తారసపడ్డప్పుడు కాంక్ష రగిలిన మగాడికి 'లావు' 'సన్నము' అన్న మీమాంస అడ్డంరాదు. ఈత నేర్చినవాడికి పెడల్పెంత పొడుగెంత లోతెంత అన్న సమస్య సహజంగా ఏర్పడదు. శరవణభవ ఆర్టు ప్రొడక్షన్స్ వారి 'బంధాలు-బంధుత్వాలు'లో 'డబుల్ డన్‌ల పిల్లో'లా సుతిమెత్తని ఎత్తులు కులికే యీ జయలలితను ఆక్రమించుకోగల నాయకుడెవరో చూద్దాం!

తప్పకుండా ఉత్తమ చిత్రాలే.

మరి వాటిని ప్రజలు మెచ్చలేదుగదా!

వారికి నచ్చలేదు!

వెర్రికుదిరింది- తలకి రోకలిచుట్టమన్నట్టుగా వుంది మీసమాధానం!

వెర్రివెర్రి ప్రశ్నలు వచ్చినప్పుడు సమాధానాలుకూడా అలాగే యిస్తాం మేము!

సారీ!- నా ప్రశ్నలో తప్పుంటే! కాని ప్రజల్లో మహాసంచలనంగా వుంది కర్ణ గురించీ కురుక్షేత్రంగురించీ! దేన్ని ఏది కొడుతుందన్నది ఎక్కడ చూసినా చర్చ!

చూసినతర్వాత చెబుతారుగా దేన్ని ఏది కొట్టిందన్నదాన్నిగురించి! మనం కొట్టగలం అని మేము చెప్పం! వాళ్ళే చెబుతారు రేపు దేన్ని కొట్టాలో దాన్నికొట్టి! ఏమి? దేవదాసు ఏమయిందట! - మీరందరూ తెగ పొగిడారే భట్రాజుల్లా!!

సారీ! ఇంక మిమ్మల్ని విసిగించను. నేనడుగుతున్న ప్రశ్నల్ని మీరు మరోవిధంగా అపార్థం చేసుకుంటున్నారు. ఇప్పటికీ విజయనిర్మల దర్శకత్వంలో దేవదాసు అపురూపంగానే తయారైందని నా ఉద్దేశం.

అలాగే అపురూపంగానే తయారైంది మేము తీసిన పిచ్చిపుల్లయ్యకూడా! ఏమంటారు దీనికి?

ఏమీ అనను! అనలేను! కాని రేపు కురుక్షేత్రం సక్సెస్ అయితే!

కానివ్వండి! కర్ణ ఫెయిల్ కాదు!!

కర్ణ ఫెయిల్‌కాదన్న భరోసా అందరికీ వుంది. కురుక్షేత్రం సక్సెస్ అయితే?

ప్రజలు వున్నారు. వారు చూస్తారుగా!

ఏం చూస్తారు?

ఏది గొప్ప చిత్రమన్నది నిర్ణయించేది వారే!

తోడుదొంగలూ దేవదాసూ గొప్పచిత్రాలు కావని నిర్ణయించినవారినా మీరుమహానమ్మకంతో 'ప్రజలు' అంటున్నారు!

మా తోడుదొంగలు ఫెయిల్యూర్‌కు కారణం ప్రజలు కారు. కొందరే చూశారు! దేవదాసు ఫెయిల్యూర్ కారణము మాత్రం ప్రజలే. ప్రజలెవరూ చూడలేదు!

నా నమ్మకం కురుక్షేత్రంకూడా హిట్ అవుతుంది. చాలామంది చెబుతున్నారు చూసిన వాళ్ళు!

అదంతా ప్రజలు నిర్ణయిస్తారు. అందరూ బాగుండాలనే అనుకుందాం!

కర్ణ : కురుక్షేత్రం

కృష్ణ చిత్రంలోని హైలైట్స్‌మాత్రం రామారావు చిత్రానికి లోపాలే! చక్కని కధను చక్కని కధగా చూపగలరు కొందరు. చక్కని కధను విశాలమైన పరిధిలో కళ్ళకు ఆశ్చర్యం కలిగేంతగా చెప్పగలరు కొందరు. సినిమా అనే విపరీతమైన సాధనాన్ని కేవలం కధ చెప్పడానికేగాక కధకు మించినదేదోచెప్పడానికి వాడుకుంటున్నాడు కృష్ణ అనిపిస్తుంది 'కురుక్షేత్రం' చూస్తే!

Printed by M. Mallikarjuna Rao at Bhanodaya Printers, No. 18, 1st Cross Street, C.I.T. Nagar, Madras-35.
Edtior : K. Kameswara Sarma, Phone : 442036.
Publisher : DOCTOR Phone: 441316

AGADA 15-12-76 16 R. No. 8223/57 REGD. No. M. 7567 Rs. 1.00


కాగడా

★వినదగ్గ వింతలు: గాలి కబుర్లు

★నీకూ బెబ్బెబ్బె నీ అబ్బకూ బెబ్బెబ్బె

★యుద్ధరంగం లో ఏనుగ నిద్ర

★కురుక్షేత్రం జనవరి లో కాదు!



రెండు బారతాలు దేనికి ? - కృప జవాబు

ప్రజలు పత్రికల ప్రశంసలతో విజయవంతంగా నడుస్తున్న ఉత్తమ చిత్రం

